
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

శనివారం 18 మే 2024



● మాచర్లలో ఆర్ఏఎఫ్ బలగాలు

వేటుతోనైనా.. మారేనా?



కలెక్టర్ శివశంకర్



ఎస్పీ బిందు మాధవ్

● అధికారుల పనితీరుపై అనుమానాలే! ● ఇంకొందరిపై నివేదికకు అధికారులు సిద్ధం ● కలెక్టర్ శివశంకర్ రిలీవ్.. ఐజీకి ఎస్పీ బాధ్యతలు

నరసరావుపేట, మే 17: ప్రశాంత ఎన్నికలన్నారు.. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు అవ సరమైన అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.. ధైర్యంగా వచ్చి ఓటేయ్యాలన్నారు.. అసాంఘిక శక్తులు రోడ్డెక్కితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.. కానీ అధికారులు ప్రకటనలు అమలు కాలేదు. వారి హెచ్చరికలను అరాచకశక్తులు పట్టించుకోలేదు. పల్నాడు జిల్లాలో పలు ప్రాంతాల్లో పోలింగ్‌కు ముందుకంటే పోలింగ్ రోజు, ఆ తర్వాత అరాచకం రాజ్యమేలింది. పోలీసు అధికారులు చెప్తూ వచ్చిన భద్రతా చర్యలు ఏమయ్యాయో తెలియదు కానీ వైసీపీ మూకలు ఇనుపరాడ్లు, కర్రలతో స్వైర విహారం చేశారు. పోలీసుల సమక్షంలోనే ఎక్కువగా విధ్వంసాలు జరిగాయి. ప్రతి సంఘటనలోనూ పోలీసు అధికారులు ప్రేక్షకపాత్ర వహించారని ఎన్నికల సంఘం గుర్తించింది. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని కలెక్టర్, ఎస్పీ సహా ఆరు మంది పోలీసు అధికారులపై వేటేసింది. ఆ పోలీసు అధికారులపై సిట్ వేసి విచారణకు ఆదేశించింది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికైనా అధికారుల తీరులో మార్పు వచ్చేనా అంటే ఇంకా కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎస్పీ రవిశంకర్‌రెడ్డితో పాటు పలువురిని బదిలీ చేసినా యంత్రాంగం తీరు మారలేదని పోలింగ్ పరిణామాలు తెలియజేశాయి. అయితే కేంద్ర ఎన్నికల సంఘం జోక్యంతో ఈ సారి భారీగా వేటుతో పాటు వారిపై విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇంకొందరి పోలీసు అధికారులు పోలింగ్ సందర్భంగా వ్యవహ రించిన తీరుపై ఉన్నతాధికారులు నివేదిక రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ వరకు, ఆ తర్వాత ఎక్కడా దాడులు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉంది. కలెక్టర్ శివశంకర్ శుక్రవారం ఇక్కడి నుంచి రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త కలెక్టర్‌ను శుక్రవారం రాత్రి వరకు నియమించలేదు. ఎస్పీ బిందుమాధవ్ బాధ్యతలను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి స్వీకరించారు. అనంతరం జిల్లాలోని సీఐలతో ఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి శాంతిభద్రతలకు భంగం కలిగితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

ఆయనొక్కడికే సకల సౌకర్యాలు

కొత్త జిల్లా.. అనేక సవాళ్లు.. సమస్యలు కానీ అవేవీ చూడని శివశంకర్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సకల సౌకర్యాలు కల్పించుకునేందుకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్న విమర్శలున్నాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాలో ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించారన్న విమర్శలున్నాయి. తన నివాసం కోసం దాదాపు రూ.3 కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలు కల్పించుకున్నారు. అదేవిధంగా క్యాంప్ కార్యాలయం కోసం అర్బన్ సెంటర్ భవనాన్ని తీసుకున్నారు. తమ కార్యాల యాల్లో కూర్చునేందుకు సరైన కుర్చీలు కూడా లేవని పలువురు అధికారులు వాపోయినా పట్టించుకోలేదని సమాచారం. ఇక విద్యాశాఖ కార్యాలయానికి స్థలం, ఇంధన బంకు ఏర్పాటుకు జలవనరుల శాఖ కార్యాలయం కేటాయింపుపై విమర్శలు వచ్చాయి. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌కు ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం నిర్మాణాలు జరగాల్సి ఉన్నా అందుకు విరుద్ధంగా కలెక్టర్ వ్యవహరించారన్న విమర్శలున్నాయి. సంక్రాంతి సంబరాలు నిర్వహణ, నిధులపై ఆరోపణలు వచ్చాయి. కలెక్టరేట్‌లో ఓ నిర్మాణం కోసం ఐఎంఏను విరాళం కోరినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆకస్మి కంగా కలెక్టర్ బదిలీతో ఆయన కోటరీ లోని అధికారులు కంగుతిన్నారు.

ఫిర్యాదులు బుట్టదాఖలు

ఎన్నికలకు సంబంధించి అనేక ఫిర్యాదులు ఎన్నికల కమిషన్‌కు అందాయి. వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ జిల్లా ఎన్నికల అధికారికి కమిషన్ పంపింది. వీటిపై పూర్తి స్థాయిలో విచారణ జరపకుండానే ఫిర్యాదులో పేర్కొన్న పరిస్థితులు జిల్లాలో లేవని అంతా బాగుందని ఎన్నికల కమిషన్‌కు జిల్లా ఎన్నికల అధికారులు సమాధానమిచ్చారు. ఈ ప్రక్రియలో ఓ అధికారి కీలకపాత్ర పోషించారని సమాచారం. అధికార పార్టీకి అనుకూలంగా ఆయన వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిశీలనలో ఏకపక్షంగా వ్యవహరించారని ఈసీ నిర్ధారించుకుంది.

● అనుయాయులకే కీలక బాధ్యతలు

అధికారుల బదిలీల్లో కూడా ఎన్నికల నిబంధనలు పాటించలేదు. అధికార పార్టీకి అనుయాయులుగా పేరొందిన అధికారులను కలెక్టర్ బదిలీ చేయకుండా ఇక్కడే ఉంచారన్న ఆరోపణలు వచ్చాయి. వీరికి ఎన్నికల్లో కీలక బాధ్యతలు అప్పగించారని సమాచారం. డీపీవోపై పలు ఆరోపణలు వచ్చాయి. ఆయనకు కలెక్టర్ కీలక బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల సిబ్బందిని ఎవరిని ఎక్కడికి పంపాలనే బాధ్యతలను ఆయన నిర్వహించారు. నకరికల్లు మండలానికి చెందిన మరో అధికారి కూడా ఈ విషయంలో కీలకంగా వ్యవహరించారని తెలిసింది. వీరిద్దరిపై కూడా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. అయినా సదరు అధికారులకు కలెక్టర్ వత్తాసు పలికారన్న విమర్శలున్నాయి. పోలింగ్ తర్వాత రోజు జిల్లాలో పెద్దఎత్తున విధ్వంసాలు జరుగుతున్నా కలెక్టర్ సరైన రీతిలో స్పందించలేదని ఎన్నికల కమిషన్ గుర్తించినట్లు తెలిసింది. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను అతిక్రమించడం వల్లే ఆయనపై బదిలీ వేటు పడిందన్న ప్రచారం జరుగుతోంది.

నాలుగో రోజూ.. 144 సెక్షన్

● పల్నాడులో మోహరించిన కేంద్ర బలగాలు
● కొనసాగుతున్న పికెట్లు.. మాదలలో పోలీసుల సోదాలు
● మున్సిపల్ పట్టణాల్లో దుకాణాలు మూయించిన పోలీసులు

నరసరావుపేట, మాచర్ల టౌన్, కారంపూడి, ముప్పాళ్ల, రెంటచింతల, సత్తెనపల్లి, మే 17: విధ్వంసాలు.. అరాచకాల నుంచి పల్నాడు ఇంకా తేరుకోలేదు. నాలుగు రోజులుగా జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంది. అయినా ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయం మధ్యే జనం ఉన్నారు. ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. బుధ, గురువారాల్లో జరిగిన పోలీసు తనిఖీల్లో వైసీపీ నేతల ఇళ్లల్లో పెట్రో బాంబులు ఉన్నట్లు తెలియడంతో ప్రజల్లో భయాందోళనలు మరింత పెరిగాయి. ఇంకెన్ని దగ్గర్ల ఇలాంటి బాంబులు, మారణాయుధాలు ఉన్నాయోనని ఆందోళన చెందు తున్నారు. దీంతో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేస్తున్నారు. ఇతర జిల్లాల నుంచి 600 మంది పోలీసులను రప్పించారు. 17 కంపెనీల కేంద్ర బలగాలు బందోబస్తులో పాల్గొంటున్నాయి. మాచర్ల, నరసరావుపేట, కారంపూడిలో పోలీసు బలగాలు మోహరించాయి. మాచర్ల, గురజాల, నరసరావుపేట నియోజకవర్గాలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నరసరావుపేట, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, కారంపూడి, మాచర్ల పట్టణాల్లో దుకాణాలను పోలీసులు మూయించారు. ఈవీఎం ధ్వంసాలకు సంబంధించి వెబ్ ఫుటేజ్‌ను సేకరించి పాల్గొన్న వారందరిపై కేసులు నమోదు చేశారు. వీడియో క్లిప్పింగ్‌ల ద్వారా అల్లరి మూకలను గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అరాచకాలకు సంబంధించిన కేసులు నమోదు చేశారు. విధ్వంసాలకు పాల్పడిన 250 మందిని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. వీరిలో 20 మందిని రిమాండ్‌కు పంపారు. ఈవీఎంను ధ్వంసం చేసిన నాలుగు కేసుల్లో నిందితులను అరెస్టు చేశారు. ముందస్తు చర్యలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్లను కొనసాగిస్తున్నారు. పట్టణాల్లో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. శుక్రవారం మాచర్ల పట్టణానికి అదనంగా రెండు కంపెనీల ఆర్ఏఎఫ్ (210 మంది) బలగాలు దిగాయి. పట్టణంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అప్రకటిత కర్ఫ్యూ పరిస్థితులు కారంపూడిలో నెలకొన్నాయి. జన సంచారం లేకుండా వీధుల్లో పోలీసులు అడుగడుగునా కాపలా కాస్తున్నారు. ప్రధాన కూడళ్లలో బారికెడ్లు పెట్టి పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. రెంటచింతల మండలంలోని 11 గ్రామాలకు 7 గ్రామాల్లో పోలీసు పికెట్లు ఏర్పాటు చేసినట్లు ఏఎస్పీ రమణమూర్తి చెప్పారు. ముప్పాళ్ల మండలం మాదలలో వైసీపీ నేత గృహంలో పెట్రోల్ బాంబులు దొరకడంతో సత్తెనపల్లి డీఎస్పీ గురునాథబాబు, సీఐలు రాజేష్, రాంబాబు వంద మంది పోలీసు బలగాలతో శుక్రవారం అనుమానితుల గృహాలను సోదా చేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మాదలలో పెట్రో బాంబులు కలిగి ఉన్న వైసీపీ నాయకుడు గుంటూరు సైదాపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హజరతయ్య తెలిపారు. సత్తెనపల్లిలో ప్రజలు రోడ్ల వెంట గుమికూడ కుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ సహకరించాలని సీఐ శ్రీనివాసరావు కోరారు. ఎస్ఐ సంధ్యారాణి ఆధ్వర్యంలో పోలీసులు ప్రధాన కూడళ్ళల్లో బందోబస్తు నిర్వహించారు. నిరవధిక 144 సెక్షన్ అమలుతో పట్టణ వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారాలను కోల్పోతున్నామని యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



మాచర్లలో మూతబడ్డ దుకాణాలు



కారంపూడిలో పోలీసు బందోబస్తు



రెంటాలలో పోలీసు పికెటింగ్



మాదలలో పర్యటిస్తున్న డీఎస్పీ గురునాథబాబు

అరెస్టు భయంతో అజ్ఞాతంలోకి..

పిన్నెల్లి సోదరులు ఎలా పరారయ్యారు?

మాచర్లలో హింసకు పాల్పడిన వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి అరెస్టు భయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. గృహ నిర్బంధంలో ఉన్న వారిద్దరూ గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. రాత్రి 10 గంటలకు ఇంటికి వచ్చిన వారు గన్‌మెన్లను కింద ఉంచి ఇంటి మేడపైకి వెళ్లారు. ఆ తర్వాత అర్ధరాత్రి గోడ దూకి ప్రైవేటు వాహనాల్లో గుర్తు తెలియని ప్రదేశానికి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. పిన్నెల్లి సోదరులు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు శుక్రవారం ఉదయం గుర్తించిన గన్‌మెన్లు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. వారి అరాచకాలపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరెస్టు చేస్తారనే భయంతోనే ముందస్తుగానే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. అయితే హౌస్ అరెస్టులో ఉన్న వారు ఎలా పరారయ్యారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నడిరోడ్డుపై దారుణాలు

● మూడు రోజుల్లో రెండు ఘటనలు
● పాత నేరస్థుల కదలికలపై కొరవడిన నిఘా
● ఉలిక్కిపడిన ప్రజలు.. కొత్త సంస్కృతిపై ఆందోళన

బాపట్ల, మే 17 (ఆంధ్రజ్యోతి): నడిరోడ్డుపై దారుణాలు.. రౌడీ మూకలు బరితెగిస్తున్నాయి.. సినీ ఫక్కీలో ఛేజింగ్‌లు.. దాడులు.. హత్యలు.. గత కొన్ని రోజులుగా బాపట్లలో చోటుచేసుకుంటున్న ఘటనలతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. పాత నేరస్థులపై పోలీసు నిఘా కొరవడటంతోనే అల్లరి మూకలు చెలరేగిపోతున్నాయని తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ ముగిసిన మరుసటి రోజే రేపల్లెలో ఓ రౌడీషీటర్ తల నరికి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన మరువక ముందే బాపట్ల పాత బస్టాండ్ దగ్గర బుధవారం రాత్రి కత్తులతో దారుణంగా ఓ వ్యక్తిని పొడిచి చంపారు. ఈ రెండు ఘటనలు కూడా ఆయా పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. పాత పగల నేపథ్యంలోనే ఈ దారుణాలు జరిగాయనే వాదనను పోలీసులు వినిపిస్తున్నారు. పలు జిల్లాల్లో ఎన్నికల అనంతరం హింస చెలరేగుతున్న సమయంలో బాపట్ల జిల్లాలో రెండు హత్యలు జరిగాయి. జిల్లాలో ఇలాంటి హత్యల సంస్కృతి గతంలో లేవు. ఇటీవల సూర్యలంక రోడ్డులో అయితే గ్యాంగ్‌వార్‌ను తలపించే విధంగా బాహాబాహికి దిగడమే కాకుండా చంపుకునే వరకు వెళ్లారు. గంజాయి మత్తులోనే ఇది జరిగిందనే ప్రచారం కూడా అప్పుడు జరిగింది. మళ్లీ ఇప్పుడు బాపట్ల పాతబస్టాండ్ దగ్గర కారుతో వెంటాడి ఢీకొట్టి అందరూ చూస్తుండగానే విచక్షణా రహితంగా దాడి చేసి హత్య చేశారు. ప్రశాంతతకు నెలవుగా బాపట్లలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం కొట్టివచ్చినట్లు కనిపిస్తోంది. తెరవెనక అండలేనిదే ఇంతటి దారుణాలకు సాహసించరనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. వైసీపీ పాలనలో పాలకపార్టీ నేతలు వారి స్వప్రయోజనాల కోసం అరాచకశక్తులను తెర వెనక నుంచి ప్రోత్సహిస్తూ వారికి ఊతమిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిని బలపరిచే విధంగా బాపట్లలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయి. పోలీసులు మూలాల్లోకి వెళ్లి విచారణ చేసి ఇలాంటి దారుణాలు మళ్లీమళ్లీ జరగకుండా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల వేళ పట్టణం మొత్తం సీసీ కెమేరాల నిఘాలో ఉందని చెప్పిన పోలీసులకు పాతబస్టాండ్ కూడలిలో జరిగిన హత్యకు సంబంధించి సరైన ఫుటేజ్ దొరక్కపోవడం గమనార్హం.



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

చీరాలలో గవర్నర్ అబ్దుల్ నజీర్

చీరాల టౌన్, మే 17: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటనలో భాగంగా శుక్రవారం చీరాల పరిధిలోని వాడరేవు వచ్చారు. అక్కడి ఐటీసీ అతిథి గృహంలో బస చేశారు. ఆయన్ను కలెక్టర్ పి.రంజిత్‌బాష, ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గవర్నర్ రాత్రికి అక్కడే బస చేసి శనివారం సాయంత్రానికి తిరిగి వెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.

స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా ఆదేశాలు

బాపట్ల, మే 17: బాపట్ల లోక్‌సభ పరిధిలోని ఈవీఎంలను భద్రపరిచిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద భద్రతా చర్యలను ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి ఆయన పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన రిజిష్టర్ పరిశీలించారు. అనంతరం అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించారు. కౌంటింగ్‌కు సంబంధించి రాజకీయపార్టీల ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీ, బారికేడ్ ఏర్పాటు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్పీ విఠలేశ్వర్, డీఆర్వో సత్తిబాబు, ఆర్డీవోలు గంధం రవీందర్, హేలా షారోను పాల్గొన్నారు.



స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్

284 మందిపై కేసులు.. 255 మంది అరెస్టు

జిల్లాలో పోలింగ్ రోజున, తదనంతరం జరిగిన ఘర్షణలపై 284 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం తెలిపారు. వీరిలో ఇప్పటి వరకు 255 మందిని అరెస్టు చేశామన్నారు. జిల్లాలో ఎవరైనా ఘర్షణలకు పాల్పడినా, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినప్పటి నుంచి శాంతిభద్రతలకు సంబంధించి 24 మందిపై 13 కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. 22 మందికి 41(ఎ) సీఆర్పీసీ నోటీసులు జారీ చేసి ఇద్దరిని రిమాండ్‌కు పంపించామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఘటనలపై మరో 21 కేసులు నమోదు చేసి 42 మందిని అరెస్టు చేశామన్నారు. జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లపై నిఘా ఉంచామన్నారు.

నిఫ్టెమ్‌లో పీహెచ్‌డీ

దిక్సూచి DIKSUCHI



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్ (నిఫ్టెమ్)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. రీసెర్చ్ ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ విధానాల్లో ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. సంస్థ నిబంధనల ప్రకారం ఫుల్ టైమ్ అభ్యర్థులకు ఫెలోషిప్ అందిస్తారు.

రీసెర్చ్ ఎంట్రెన్స్ టెస్ట్

- ఇందులో మూడు దశలు ఉంటాయి. మొదటి దశలో జనరల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఉంటుంది. ఇందులో అన్నీ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలే ఇస్తారు. ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. నెగెటివ్ మార్కులు లేవు. పరీక్ష సమయం గంట. కనీసం 40 శాతం మార్కులు సాధించినవారిని మాత్రమే తరవాతి దశలకు అనుమతిస్తారు.
- రెండో దశలో డిపార్ట్‌మెంట్ లెవెల్ రిటెన్ ఎగ్జామ్ ఉంటుంది. ఇది స్పెషలైజేషన్‌కు సంబంధించి ఉంటుంది. ఇందులో ఆబ్జెక్టివ్ ప్రశ్నలు, అబ్‌స్ట్రాక్ట్ రైటింగ్, కేస్ స్టడీస్ ఉంటాయి. పరీక్ష సమయం గంట.
- మూడో దశలో ఇంటర్వ్యూ ఉంటుంది. అభ్యర్థులు ఎంచుకొన్న పరిశోధనాంశానికి సంబంధించి ప్రజంటేషన్ ఇవ్వాలి. ఇంటర్వ్యూలో కనీసం 50 శాతం స్కోర్ సాధించినవారిని మాత్రమే అడ్మిషన్ ప్రక్రియకు ఎంపిక చేస్తారు.
- డిపార్ట్‌మెంట్ లెవెల్ రిటెన్ ఎగ్జామ్ స్కోర్‌కు 60 శాతం, ఇంటర్వ్యూ స్కోర్‌కు 20 శాతం, అకడమిక్ మెరిట్‌కు 20 శాతం వెయిటేజీ ఇస్తూ విభాగాలవారీగా మెరిట్ జాబితా రూపొందిస్తారు.

విభాగాలు-సీట్లు: అగ్రికల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ విభాగంలో 10 సీట్లు, ఫుడ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ విభాగంలో 10 సీట్లు, ఫుడ్ ఇంజనీరింగ్ విభాగంలో 9 సీట్లు, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో 9 సీట్లు, ఇంటర్ డిసిప్లినరీ సైన్సెస్ విభాగంలో 9 సీట్లు ఉన్నాయి.

పరిశోధనాంశాలు: లైఫ్ సైన్సెస్, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, రిడక్షన్ స్ట్రాటజీస్ ఫర్ ప్లాంట్ ఫుడ్- యాంటీ న్యూట్రిషనల్ ఫాక్టర్స్, నాన్ థర్మల్ ప్రాసెసింగ్, రెన్యూవబుల్ ఎనర్జీ అప్లికేషన్స్, పోస్ట్ హార్వెస్ట్ హార్టికల్చర్ అండ్ టెక్నాలజీ, మష్రూమ్ ప్రొడక్షన్ అండ్ టెక్నాలజీ, ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్, ఆంత్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్ట్రాటజీ, ఆపరేషన్స్ అండ్ డెసిషన్ సైన్సెస్, ఫైనాన్స్-అకౌంటింగ్-ఎకనామిక్స్, మార్కెటింగ్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హెచ్‌ఆర్, ఎక్స్‌పెరిమెంటల్ ఫిజిక్స్, నానో మెటీరియల్స్-బయోసెన్సర్స్, మేథమెటికల్ మోడలింగ్(బయాలజీ/ఎకాలజీ/ఇన్ఫెక్షియస్ డిసీజ్), ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటేషనల్ మోడలింగ్, బయోపాలిమర్స్, ఫుడ్ సేఫ్టీ, మెషిన్ లెర్నింగ్ ఫుడ్ సేఫ్టీ అండ్ సప్లయ్ చెయిన్, ఫుడ్ ఇంజనీరింగ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తదితరాలు.

అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌తో ఎంఈ/ఎంటెక్/మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి. యూజీసీ/సీఎస్ఐఆర్/ఐసీఎంఆర్/ఐకార్ నుంచి నెట్/జేఆర్ఎఫ్/ఎస్ఆర్ఎఫ్ అర్హత లేదా జాతీయ స్థాయిలో ఏదేని ఫెలోషిప్ అర్హత ఉన్నవారు ఎంట్రెన్స్ టెస్ట్ రాయనవసరం లేదు. వీరిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. పార్ట్ టైమ్ ప్రోగ్రామ్‌లో చేరాలంటే అభ్యర్థులు పనిచేస్తున్న సంస్థ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.1000; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 15
- **రీసెర్చ్ ఎంట్రెన్స్ టెస్ట్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల:** జూన్ 20న
- **పరీక్ష కేంద్రం:** నిఫ్టెమ్ క్యాంపస్, కుండ్లీ, సోనెపట్ జిల్లా
- **రీసెర్చ్ ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** జూలై 1న
- **ఇంటర్వ్యూలు:** జూలై 2, 3
- **అడ్మిషన్ పొందిన అభ్యర్థుల జాబితా విడుదల:** జూలై 8న
- **మొదటి సెమిస్టర్ ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ:** జూలై 12
- **అడ్మిషన్ ప్రక్రియ ముగింపు:** జూలై 15న
- **వెబ్‌సైట్:** www.niftem.ac.in

Aspire Leaders Program 2024

Description: The global Aspire Leaders Program is a fully funded 14-week online leadership program offered by the Aspire Institute. It has been designed to help students unlock their potential and become well-rounded professionals.
Eligibility: This program is open for students within the age group of 18-29 years. The annual household income of the applicants should be less than 8,00,000. Only first-generation learners are eligible to apply for the program. Participants who have enrolled in or completed an undergraduate program in the last three years can apply. Applicants must have an intermediate level of proficiency in English.
Prizes & Rewards: Free access to training modules, live sessions by Havard faculty, and much more
Last Date to Apply: 03-07-2024
Application mode: Online applications
Short Url: www.b4s.in/aj/ALPS1

SCHOLARSHIP ALERT

Mirae Asset Foundation Scholarship Program

Description: Mirae Asset Foundation invites applications from students who are currently pursuing undergraduate or postgraduate courses across India.
Eligibility: Open to students who are currently pursuing undergraduate or postgraduate courses across India. Applicants must have scored at least 60% in the previous academic year. The annual family income of the applicants must not exceed INR 8,00,000.
Prizes & Rewards: Scholarships up to INR 50,000
Last Date to Apply: 26-06-2024
Application mode: Online applications
Short Url: www.b4s.in/aj/MAFS1

India Fellow Social Leadership Program



Description: India Fellow Social Leadership Program 2024-25 is an opportunity offered by the India Fellow for graduate students and young professionals between 20 and 30 years of age. It is an 18-month leadership program designed to help participants develop their skills and make a positive impact on communities.
Eligibility: Open for Indian citizens aged between 20 to 30 years. Applicants must be graduates in any discipline or about to complete graduation by the fellowship start date. Students must be ready for an 18-month full-time commitment to the fellowship and prepared to be placed in any part of the country and any thematic area.
Prizes & Rewards: A monthly stipend of up to 22,000 and other benefits
Last Date to Apply: 31-05-2024
Application: Online applications
Short Url: www.b4s.in/aj/IFSA2

buddy4study.com

ఏపీ ఏకలవ్య గురుకులాల్లో
ఇంటర్ ప్రవేశాలు



గుంటూరు జిల్లా-తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ(ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్)- పదకొండో తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లలో అడ్మిషన్స్ ఇస్తారు. ఎటువంటి ఎంట్రెన్స్ రాయనవసరం లేదు. పదోతరగతి మార్కుల ఆధారంగా ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈపీ గ్రూప్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. ఈఎంఆర్ఎస్ విద్యార్థులకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది. సీట్లు మిగిలిన పక్షంలో మాత్రమే ఇతరులకు అవకాశం కల్పిస్తారు. బోధన, వసతి ఉచితం. అభ్యర్థుల ఆసక్తి మేరకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక శిక్షణ అందిస్తారు. అర్హతలు ఉన్న అభ్యర్థులు ఈ నెల 18లోపు దరఖాస్తు చేసుకోవాలి.

సీట్ల వివరాలు: ప్రతి ఈఎంఆర్ స్కూల్లో గ్రూప్‌నకు 30 సీట్లు ఉన్నాయి. ఒక్కో గ్రూప్‌లో 570 సీట్లు చొప్పున మొత్తం 1,710 సీట్లు ఉన్నాయి. వీటిలో 80 శాతం సీట్లను ఎస్టీ అభ్యర్థులకు ప్రత్యేకించారు. మిగిలిన సీట్లను రిజర్వ్‌డ్ వర్గాలు, అనాథలు, వితంతువుల పిల్లలు, దివ్యాంగుల పిల్లలకు కేటాయించారు.

గ్రూప్‌లు-సబ్జెక్టులు

ఎంపీసీ సబ్జెక్టులు: ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్/బయాలజీ/హిందీ/రీజనల్ లాంగ్వేజ్/ఏదేని ఇతర సబ్జెక్ట్

బైపీసీ సబ్జెక్టులు: ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్ సైన్స్/హిందీ/రీజనల్ లాంగ్వేజ్/ఏదేని ఇతర సబ్జెక్ట్

హ్యూమానిటీస్ సబ్జెక్టులు: ఇంగ్లీష్, హిస్టరీ; ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిందీ నుంచి రెండు సబ్జెక్టులు; రీజనల్ లాంగ్వేజ్/ఏదేని ఇతర సబ్జెక్టు అదనంగా ఆరో సబ్జెక్టు కింద ఈఎంఆర్ఎస్ అందిస్తున్న వాటిలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

ఎంపిక: ఎంపీసీ గ్రూప్‌లో ప్రవేశానికి పదోతరగతిలో సాధించిన టోటల్ మార్కులు; సైన్స్, మేథమెటిక్స్‌లో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.
- బైపీసీ గ్రూప్‌లో ప్రవేశానికి పదోతరగతిలో సాధించిన టోటల్ మార్కులు, సైన్స్ మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.
- **వెబ్‌సైట్:** www.aptwgurukulam.ap.gov.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/cqx1uEMలో చదవండి.

టీఎస్ సెట్ - 2024

జాబ్ కార్నర్

తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష(టీఎస్ సెట్)-2024 నోటిఫికేషన్‌ను ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసింది. రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ కళాశాలల లెక్చరర్ నియామకాలకు అర్హత సాధించేందుకు ఈ పరీక్షను ఉద్దేశించారు.

సబ్జెక్టులు: జనరల్ పేపర్ ఆన్ టీచింగ్ అండ్ రీసెర్చ్ ఆప్టిట్యూడ్(పేపర్-1), జాగ్రఫీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లీష్, ఎర్త్ సైన్స్, లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, తెలుగు, ఉర్దూ, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, సంస్కృతం, సోషల్ వర్క్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, లింగ్విస్టిక్స్

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

పరీక్ష ఫీజు: ఓసీలకు రూ.2000. బీసీ/ఈడబ్ల్యూఎస్‌లకు రూ.1500; ఎస్సీ, ఎస్టీ, వీహెచ్, హెచ్ఐ, ఓహెచ్, ట్రాన్స్‌జెండర్‌లకు రూ.1000.

పరీక్ష కేంద్రాలు: ఆదిలాబాద్, నిజామాబాద్, విజయవాడ, హైదరాబాద్, వరంగల్, కర్నూలు, కరీంనగర్, ఖమ్మం, తిరుపతి, మహబూబ్‌నగర్, వైజాగ్, నల్లగొండ

చివరి తేదీ: జూలై 2

పరీక్ష తేదీలు: 2024 ఆగస్టు 28 నుంచి 31 వరకు

వెబ్‌సైట్: telanganaset.org/index.html

నవ్య | చిత్రజ్యోతి

ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరు?



తన సినిమా ప్రచార కార్యక్రమాలపైన సైతం ఆచితూచి స్పందిస్తారు ప్రభాస్. అలాంటిది శుక్రవారం ఆయన సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఒక్కసారిగా నెటిజన్లలో చర్చనీయాంశం అయింది. 'డార్లింగ్స్ ఎట్టకేలకు మన జీవితాల్లోకి ఒక ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు, వేచి చూడండి' అంటూ ఆయన ఇన్‌స్టాలో పెట్టిన పోస్ట్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో పాటు పలు రకాల ఊహాగానాలకు తెరలేపింది. మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్‌గా ఉన్న ప్రభాస్ ఓ ఇంటివాడవబోతున్నారు అని, తన కాబోయే జోడీని పరిచయం చేయబోతున్నారనీ కొందరు నెటిజన్లు స్పందిస్తున్నారు. అయితే త్వరలో 'కల్కి 2898 ఏడీ' చిత్రం విడుదల ఉండడంతో ఆ సినిమా అప్డేట్ గురించి ప్రభాస్ ఇలా స్పందించారంటూ మరికొందరు భావిస్తున్నారు. 'కల్కి' చిత్రంలో కమల్‌హాసన్, దీపికా పదుకొనేకు సంబంధించిన ప్రచార చిత్రాలను విడుదల చేయబోతున్నారనీ, దానికోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టాడని సినీ వర్గాలు చెబుతున్నాయి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సి. అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

కన్నప్ప కోసం కాజల్



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' లో నటించే స్టార్స్ సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. మొన్న బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్, నిన్న ప్రభాస్, తాజాగా ఇప్పుడు కాజల్. ఇలా రోజుకో స్టార్ ఎంట్రీతో, అప్డేట్స్‌తో 'కన్నప్ప' చిత్రం నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు ప్రకటించారు. ఇంతకు ముందు 'మోసగాళ్లు' చిత్రంలో విష్ణు, కాజల్ నటించిన సంగతి విదితమే. ఇప్పుడు మరోసారి విష్ణు సినిమాలో కాజల్ నటిస్తున్నారు. డాక్టర్ మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ భారీ చిత్రానికి ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. న్యూజిలాండ్‌లో 'కన్నప్ప' చిత్రానికి సంబంధించిన రెండు మేజర్ షెడ్యూల్స్ జరిగాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతోంది. ఈ నెల 20న కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'కన్నప్ప' టీజర్ విడుదల చేయనున్నారు.

బుల్లితెర నటుడు చందు ఆత్మహత్య



బుల్లితెర నటుడు చందు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. డిప్రెషన్‌తోనే ఆయన ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. శుక్రవారం హైదరాబాద్ మణికొండలోని ఆయన ఇంట్లో ఈ దుర్ఘటన జరిగింది. టీవీ నటి పవిత్ర జయరాం రోడ్డు ప్రమాదంలో చనిపోయాక చందు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తనకు బ్రెయిన్‌కు సంబంధించిన వ్యాధి ఉందని, ఇంకొన్నాళ్లే బతుకుతానని చెప్పారు. ఆత్మహత్యకు ముందు 'ఈ రోజు పవిత్ర పుట్టిన రోజు నన్ను రమ్మంటోంది అని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. త్రినయని, కార్తీకదీపం లాంటి సీరియళ్లతో చందు నటుడిగా గుర్తింపు పొందారు. ఆయనకు భార్య శిల్ప, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఇండియన్ నేటివిటీతో పోకెమాన్

పిల్లలను అమితంగా ఆకర్షించిన యానిమేషన్ సిరీస్‌ల్లో 'పోకెమాన్'కు ప్రత్యేక స్థానం ఉంది. ఇప్పుడు 'పోకెమాన్ హారిజన్స్' పేరుతో సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సిరీస్‌లో ప్రీమియర్ ఎపిసోడ్‌ను హంగామా టీవీలో ఈ నెల 25న స్ట్రీమింగ్ చేయబోతున్నారు. భారతీయ ప్రేక్షకుల అభిరుచిని దృష్టిలో ఉంచుకొని దీన్ని రూపొందించినట్లు మేకర్స్ తెలిపారు. కథలో ఇక్కడి నేటివిటీకి తగ్గట్లు మార్పులు చేయడంతో పాటు పలువురు ఇండియన్ ఆర్టిస్టులు మేకింగ్‌లో భాగమయ్యారు. ప్రముఖ సంగీత దర్శకులు



విశాల్ - శేఖర్ సంగీతం అందించగా గాయకులు అర్మాన్ మాలిక్, హీరోయిన్ షిర్లే సేటియా ఇందులోని పాత్రలకు తమ గొంతును అందించారు. 'చిన్నప్పుడు పోకెమాన్ టాయ్స్ కలెక్ట్ చేశాను. ఇప్పుడు ఈ సిరీస్‌లోని పాత్రలకు డబ్బింగ్ చెప్పడం మర్చిపోలేని అనుభవం' అన్నారు షిర్లే సేటియా.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలుగు చలనచిత్ర దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్‌శంకర్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డైరెక్టర్స్ డే సందర్భంగా ఈనెల 19న నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రిని సన్మానించారు.

ఎంటర్‌టైన్ చేసే లారీ



శ్రీకాంత్‌రెడ్డి ఆసం హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'లారీ చాప్టర్ - 1'. చంద్ర శిఖ కథానాయిక. రాఖీ సింగ్ కీలకపాత్ర పోషించారు. ఆసం వెంకట లక్ష్మి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను యూనిట్ గురువారం విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ 'డైరెక్షన్ కోర్స్ చేశాక యూట్యూబ్‌లో వీడియోలు చేశాను. తర్వాత పలు చిత్రాలకు వివిధ విభాగాల్లో సహాయకుడిగా పనిచేసి అనుభవం గడించాను. ఇప్పుడు 'లారీ చాప్టర్-1' అనే సినిమాతో హీరోగా వస్తున్నాను. ఇదొక సరికొత్త యాక్షన్ ఎంటర్టైనర్. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ విడుదల చేస్తున్నాం. త్వరలో రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: తాడిపత్రి నాగార్జున.

కొత్త తరహా కంటెంట్‌తో...



శాంతి చంద్ర హీరోగా, మాజీ మిస్ ఇండియా స్మ్రితి కథానాయికగా నటిస్తున్న చిత్రం 'డర్టీ ఫెలో'. దీపిక సింగ్, సత్యప్రకాశ్, నాగినీడు కీలకపాత్రలు పోషిస్తున్నారు. అడారి మూర్తి సాయి దర్శకత్వంలో జి.ఎస్ బాబు నిర్మించారు. ఈ నెల 24న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు వశిష్ఠ చేతుల మీదుగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా వశిష్ఠ మాట్లాడుతూ 'కొత్త తరహా కంటెంట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోందని ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి. దర్శకుడి శైలి ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెడుతుంది' అని అన్నారు. శాంతి చంద్ర మాట్లాడుతూ 'డర్టీఫెలో ఆడియోకు చక్కటి స్పందన వచ్చింది. సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది' అన్నారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/HhJ3Ouoలో చదవండి.

మాచర్లలో మారీచులు

ఆధిపత్య పోరులో బ్రదర్స్ అరాచకాలు

బరితెగించి దాడులకు దిగిన వైసీపీ మూకలు

నాలుగు రోజులుగా భయాందోళనలో పల్లెలు



వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో ధ్వంసమైన జనసేన నేత బొలేరో వాహనం, కారంపూడిలో వైసీపీ దాడిలో దగ్ధమవుతున్న టీడీపీ నేత వాహనం, కారంపూడిలో వైసీపీ మూకల దాడిలో ధ్వంసమైన దుకాణాలు

మాచర్ల టౌన్, మే 17: దాడులు.. దౌర్జన్యాలు.. అరాచకాలు.. ఆగడాలతో మాచర్లలో మారీచులు చెలరేగిపోయారు. ఇంతకాలం ఎదురేలేదన్నట్లుగా సాగిన మాచర్ల బ్రదర్స్‌కు ఈ సారి చెక్ పడేలా పరిస్థితులు నెలకుంటున్నాయని తెలిసి మారీచు బ్రదర్స్ విధ్వంసం సృష్టించారు. వారు ఒకవిధంగా భావిస్తే మరోలా పోలింగ్ జరిగింది. ఏకపక్షంగా జరుగుతుందని ఆశించగా అందుకు విరుద్ధంగా సాగింది. బూత్‌ల్లో ఏజెంట్లుగా ఎవరూ ఉండకూడదని హెచ్చరికలు జారీ చేసి, దాడులు చేసినా టీడీపీ వర్గీయులు లెక్కచేయలేదు. పోలింగ్ సక్రమంగా జరగకుండా చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా ఓటర్లు వెనక్కి తగ్గలేదు. ఈ పరిణామాలన్నీ తమ ఆధిపత్యానికి అడ్డంకిగా మారాయని భావించిన బ్రదర్స్ పోలింగ్ తర్వాత రోజు తెలంగాణ నుంచి మూడు వందల మందిని తీసుకువచ్చి వారికి విందు ఇచ్చి, మందు పోసి వారిచే విధ్వంసానికి దిగారు. వారు సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ఏకంగా కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాల్సి వచ్చిందంటే బ్రదర్స్ ఆగడాలు ఏ రీతిలో సాగాయో తెలుసుకోవచ్చు. పోలింగ్ రోజు ఉదయం మొదలు మధ్యాహ్నం 3 గంటల వరకు పిన్నెల్లి హౌస్ అరెస్ట్ అయ్యే వరకు వైసీపీ మూకలు రెచ్చిపోతూనే ఉన్నాయి. టీడీపీ కార్యకర్తలే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు.

రెంటచింతల మండలంలో..

రెంటచింతల మండలం రెంటాలలో ఉదయం 6 గంటలకే నలుగురు పోలింగ్ ఏజెంట్లపై వేటకొడవళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో చేరెడ్డి మంజుల, రఘురామిరెడ్డి, గోపాలరెడ్డి, నాగమల్లేశ్వర రెడ్డిలు గాయపడ్డారు. పాలువాయిగేటులో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్‌లో దూరి టీడీపీ ఏజెంట్‌పై దాడి చేసి ఈవీఎం ధ్వంసం చేశారు. జెట్టిపాలెం, తుమ్మకోట గ్రామాల్లో కూడా ఘర్షణలు జరిగాయి.

వెల్దుర్తి మండలంలో..

వెల్దుర్తి మండలంలోని కండ్లకుంటలో టీడీపీ ఏజెంట్ల కుటుంబస భ్యులను వైసీపీ నేతలను గాయపరిచారు. 108లో చికిత్సకు వెళ్ల కుండా అడ్డుకుని పైశాచికత్వం ప్రదర్శించారు. అనంతరం ఏజెంట్లను బూత్ నుంచి బయటకు లాగేశారు. బూత్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కేపీ గూడెంలో టీడీపీ ఏజెంట్ తలపగలకొట్టి బయ టకు పంపించారు. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డిపై వైసీపీ మూకలు దాడి చేసి ఆయన కారును ధ్వంసం చేశారు. గొట్టిపాళ్లలో జనసేన నేత నాగరాజుకు చెందిన వాహనాన్ని దహనం చేశారు. టీడీపీ నేత రెడ్యానాయక్ కారు డ్రైవర్‌ను గాయపరిచి కారు అద్దాలను ధ్వంసం చేశా రు. పట్లవీడు, లోయపల్లి గ్రామాల్లో టీడీపీ నేతలపై రాళ్లు రువ్వారు.



కారంపూడిలో రాడ్లతో దాడులకు తెగబడుతున్న వైసీపీ గూండాలు



మాచర్లలో ఎమ్మెల్యే సోదరుడు వెంకట్రామిరెడ్డి కారుతో ఢీకొనడంతో గాయపడిన టీడీపీ కార్యకర్తలు

మాచర్ల పట్టణంలో..

మాచర్లలోని పీడబ్ల్యూడీకాలనీలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి రౌడీ మూకలతో అరాచకం సృష్టించాడు. టీడీపీ నేత యెనుముల కేశవరెడ్డి గృహంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. అంతటితో ఆగకుండా తన కారుతో అక్కడున్న టీడీ పీ కార్యకర్తలను తొక్కించి తీవ్రంగా గాయపరిచారు. కిందపడిన వారి పై దాడి చేసి మెడలో గొలుసులు, పర్సులను లాక్కొని వెళ్లారు.

మాచర్ల మండలంలో...

మాచర్ల మండలం కొత్తూరులో మాజీ ఎంపీపీ మద్దిగపు పెదవెంకట్రామిరెడ్డి కారును ధ్వంసం చేసి ఆయన్ను గాయపరిచారు. పశువేములలో బోయ గోపిరెడ్డి కారును ధ్వంసం చేశారు. రాయవ రంలో టీడీపీ కార్యకర్తలపై రాళ్లు రువ్వారు. కంభంపాడులో టీడీపీ కార్యకర్తలు పోలింగ్ కేంద్రానికి రాకుండా రాళ్లు రువ్వారు.

కారంపూడి మండలంలో..

కారంపూడి మండలం పెదకొదమగుండ్లలో కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఒప్పిచర్లలో వైసీపీ మూకలు కర్రలతో రోడ్లపై పరిగెడుతూ టీడీపీ నేతలపై రాళ్లు విసిరారు. కారంపూడిలోని 276 పోలింగ్ బూ త్‌లో సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. పేటసన్నిగండ్లలోని సింగ రుట్ల తండాలో వెబ్ కాస్టింగ్ కెమెరాల వైర్లను కట్ చేశారు. ఒప్పిచర్ల లోని 251 పోలింగ్ బూత్‌లో టీడీపీకి ఎక్కువగా ఓట్లు పోలవుతున్నా యని వైసీపీ నేత పాలకీర్తి నరేంద్ర ఈవీఎం బాక్సును పగలకొ ట్టాడు.

పోలింగ్ మరుసటి రోజు...

పోలింగ్ మరుసటి రోజు వైసీపీ అభ్యర్థి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి 30 వాహనాల్లో 300 మంది రౌడీ మూక లను పోగేసుకుని కర్రలు, రాడ్లు, కత్తులు, మారణాయుధాలతో కారం పూడిలో వీరంగం సృష్టించారు. టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి ఓ కారును తగలబెట్టారు. సీఐ నారాయణస్వామిపై దాడి చేసి గాయ పరిచారు. ఇలా నియోజకవర్గంలో వైసీపీ మూకలు విధ్వంసాలకు పాల్పడి నియోజకవర్గంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు.

పిడుగురాళ్ల సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్

● ఆలయ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో చర్యలు

పిడుగురాళ్ల, మే 17: పిడుగురాళ్ల సబ్‌రిస్ట్రార్ రాజ్యలక్ష్మిని రిజిస్ట్రేషన్ శాఖ తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. వివరాల్లోకి వెళితే.. పిడుగురాళ్ల పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూమి నిషేధిత జాబితాలో (22ఎ) వుంది. పాత రికార్డుల్లో కూడా రామలింగేశ్వరస్వామి పేరుతోనే భూమి నమోదై వున్నా కొందరు రెవెన్యూ అధికారుల సాయంతో పాత రికార్డులను సైతం పక్కన పడేసి రికార్డులే మార్చేసి వ్యక్తుల పేరుతో పొందుపరిచారు. సర్వే నెంబరు 629లో రామలింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన 1.70 ఎకరాలు భూమిని తప్పుడు మార్గంలో నిషేధిత జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఈ విషయంపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆలయ భూముల రిజిస్ట్రేషన్‌పై న్యాయస్థానం మండిపడింది. కోర్టు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల సబ్‌రిజిస్ట్రార్ రాజ్యలక్ష్మిని ఆ శాఖ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. రిజిస్ట్రేషన్ పొందిన ఆ వ్యక్తులు ఆలయ భూముల్లో మైనింగ్ కార్యకలాపాలకు దరఖాస్తు చేసుకోవడం, ఆపై మైనింగ్‌తో సున్నపురాయి తవ్వకాలకు అనుమతించడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీ నేతల అండదండలతో కొందరు రిజిస్ట్రేషన్ పొందటం మైనింగ్ చేసేందుకు దరఖాస్తు చేసుకోవడంపై హైకోర్టు కొందరికి నోటీసులు జారీచేసింది.

స్టాంపుల కొరతపై ఫిర్యాదు

● జిల్లా రిజిస్ట్రార్‌కు నోటీసులు జారీ

గుంటూరు(లీగల్), మే17: కోర్టులో నిత్యం ఉపయోగించాల్సిన కోర్టు ఫీజు స్టాంపులు బ్లాక్ మార్కెట్లో అమ్మటంపై న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి ఈ అంశంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వద్ద శుక్రవారం ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ ఫిర్యాదులో జిల్లా రిజిస్ట్రార్ (స్టాంప్స్ - రిజిస్ట్రేషన్)ను ప్రతివాదిగా చేర్చారు. జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఈ స్టాంపులను బ్లాక్‌లో అమ్ముతున్నారని దీనివల్ల న్యాయవాదులు కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా రిజిస్ట్రార్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 29న తమ ఎదుట హాజరై స్టాంపుల కొరత బ్లాక్ మార్కెటింగ్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

పరామర్శకు అనుమతి నిరాకరణ



డూండీ రాకేష్‌ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

అమరావతి, మే 17: మండలంలోని ఉంగుటూరు బాధితులను పరామర్శించేందుకు శుక్రవారం ఉదయం టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండీ రాకేష్ వస్తున్నారని తెలుసుకున్న పోలీసులు ముందస్తుగా విజయవాడ వెళ్లి ఆయనను హౌస్ అరెస్టు చేశారు.ఉంగుటూరు గ్రామంలో పది ఆర్యవైశ్య కుటుంబాలు తన తాతల నాటినుంచి కిరాణా దుకాణాలు పెట్టుకుని జీవిస్తున్నారు. ఎన్నికల ముందు రోజు వైసీపీ నాయకులు వారి ఇళ్లకు వెళ్లి ఓటింగ్‌లో పాల్గొనవద్దు అంటూ చెప్పగా, టీడీపీ వారు మాత్రం మీ ఓటు మీకు ఇష్టం వచ్చిన వారికి వేసుకోండి అని చెప్పారు. పోలింగ్ రోజు సాయంత్రం కొందరు వెళ్లి ఓటు వేసి వచ్చారు. అది గమనించిన వైసీపీ నాయకులు తమ మాట వినకుండా ఓటు వేస్తారా అని సాయంత్రం మీ సంగతి చూస్తామని హెచ్చరించారు. ఇళ్ల వద్దకు వెళ్లి తలుపులు పగలగొడుతూ అసభ్య పదజాలం వాడారు. ఇంతలో సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి రావడంతో వారు వెళ్లిపోయారు. మరుసటి రోజు ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ వారి ఇళ్ల వద్దకు వెళ్లి జరిగిన ఘటన తెలుసుకుని వారికి భరోసా కల్పించారు. వారి ఇండ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి పోలీస్ పికెటింగ్ పెట్టేవిధంగా చర్యలు తీసుకున్నారు. బాధితులు భయంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేయలేదు. వీరిని పరామర్శించి దాడులకు పాల్పడిన వైసీపీ గూండాలపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరేందుకు వస్తున్న డూండీ రాకేష్‌ను ఉంగుటూరు రాకుండా 144 సెక్షన్ ఆంక్షలతో విజయవాడలో గృహనిర్బంధం చేయడం జరిగింది.



నర్సరీ ప్రారంభిస్తున్న వీణారెడ్డి

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైటెక్ నర్సరీ ప్రారంభం

గుంటూరు(విద్య), మే17: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రి, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో హైటెక్ నర్సరీని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ ఫామ్‌ను ఇండియా/ యుఎస్ఏఐడీ మిషన్ డైరెక్టర్ వీణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీణారెడ్డి మాట్లాడుతూ వాతావరణ మార్పులను తగ్గించడానికి, వ్యవసాయ అటవీ పెంపకాన్ని పెంచడానికి సహకరించాలని విద్యార్థులను కోరారు. నర్సరీలో ఆటోమేటెడ్ ఇరిగేషన్, ఫెర్టిగేషన్ మరియు క్లైమేట్ కంట్రోల్ సిస్టమ్స్‌తో సహా అధునాతన సాంకేతికతలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టీఏఎఫ్ఐ, సీఐఎఫ్ఓఆర్ ఐసీఆర్ఏఎఫ్ చీఫ్ ఆఫ్ పార్టీ మనోజ్ దబాస్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, అగ్రికల్చరల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్బంధంలో ఉన్న పిన్నెల్లి ఎలా పారిపోయాడు

● కూటమి వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు

వినుకొండ టౌన్, మే 17: గృహ నిర్బంధంలో ఉన్న పిన్నెల్లి సోదరులు ఎలా పారిపోయారని వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. ఈసీ ఎన్ని చర్యలు తీసుకున్నా వైసీపీకి పోలీసుల సేవలు ఆగడం లేదని కూటమి ఆరోపించారు. వైసీపీ లెక్కలేనితనానికి పిన్నెల్లి సోదరుల పరారీ ఉదాహరణ అన్నా రు. పోలీసులను కొట్టి బాంబులు వేయించిన వారిని వదిలేశారన్నారు. ప్రభుత్వం మారుతుందన్న భయంతో వైసీపీ నాయకులు పరారవుతున్నారని, పల్నాడు జిల్లా సరిహద్దులో మొత్తం చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వైసీపీ వెన్నులో వణుకు : మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మే 17: రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు తరువాత రాష్ట్రంలో అధికార వైసీపీ నాయకుల వెన్నులో వణుకు మొదలైందని మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్య నేతల పలాయానం నుంచి ఫైళ్ల మాయం వరకు అన్నింటిలో అది స్పష్టంగా కన్పి స్తుందన్నారు. తమకు ఎదురే లేదనట్టుగా పల్నాడులో ఎన్నికల హింసను ప్రేరేపిం చిన ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల పరారీ దీనికి తాజా ఉదాహరణ అన్నారు. ఇప్పటివరకు వైసీపీ ఓటమిపై అనుమానంతో ఉన్న వారందరికీ పిన్నెల్లి సోదరుల మాయం స్పష్టత ఇచ్చినట్లయిందన్నారు. జూన్ 4 ఫలితాల్లో వైసీపీ ఘోర పరాభ వం మూట గట్టుకోబోతుందన్నారు. గడిచిన ఐదేళ్లలో తప్పుచేసిన వారు ఎక్కడ ఉన్నా జూన్-4 తర్వాత వదిలే ప్రసక్తేలేదని హెచ్చరించారు. పేదలకు ఇవ్వాల్సిన రూ.14 వేల కోట్లు జమ చేయకుండా జగన్ విదేశాలకు వెళ్ళి పోతాడన్నారు. ఆ డబ్బును కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు దొడ్డిదారుల్లో బిల్లులు చెల్లించేస్తారని తెలిపారు. మీసాలు తిప్పి బాంబులు వేసి పోలీసులపై దాడులు చేసిన రౌడీ ఎమ్మె ల్యేలు ఇప్పుడు గుట్టుచప్పుడు కాకుండా ఊరుదాటేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే మరికొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా కన్పించకుండా పోవచ్చన్నారు.


ఉమ్మడి జిల్లాలోనే ప్రశాంతం

ముగ్గురు చొప్పున కలెక్టర్లు, ఎస్పీలు ఉన్నా ఎన్నికలు హింసాత్మకం

గుంటూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): గత సార్వత్రిక ఎన్నికల వరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17 అసెంబ్లీ నియోజకవర్గాలున్నా చాలావరకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేవి. అరకొర సంఘటనలు మినహా బాంబులు విసురుకోవడాలు, మారణాయుధాలతో దాడులు చేసుకోవడం వంటి వి జరిగేవే కావు. ఒక కలెక్టర్, ఒక ఎస్పీ జిల్లా కేంద్రం నుంచే అం తా పర్యవేక్షించే వారు. 2004, 09, 14, 19లో జరిగిన ఎన్నికలను అప్పటి కలెక్టర్లు ప్రశాంతంగా నిర్వహిం చారు. ఎక్కడా ఎన్నికల సంఘం ఆగ్రహానికి గురైన దాఖలాలు లేవు. జాతీయ స్థాయి నేతలు నరేంద్రమోదీ, సోనియాగాంధీ తదితర నేతల బహిరంగ సభలకు కూడా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి సెక్యూరిటీ పరంగా లోపం జరగకుండా చూశారు. అలాంటిది ప్రస్తుతం మూడు జిల్లాలకు ముగ్గురు కలెక్టర్లు, ఎస్పీ లు ఉన్నా ఈ దఫా ఎన్నికలు హింసాత్మకం కావడం ఆందోళన కలిగిస్తోంది. 2004 సార్వత్రిక ఎన్నికల వరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలుండేవి. అయినా అన్ని ఏర్పా ట్లను అప్పట్లో విధులు నిర్వహించిన కలెక్టర్, ఎస్పీలు చూసుకొ న్నారు. అప్పట్లో ఇంత సాంకేతిక పరిజ్ఞానం కూడా లేదు. అయిన ప్పటికీ విజయవంతంగా ఎన్నికల ప్రక్రియని పూర్తి చేశారు. 2009కి వచ్చేసరికి నియోజకవర్గాలు 17కి కుదించారు. అప్పట్లో పల్నాడు జిల్లాలో కోడెల, కాసు కుటుంబాల మధ్య రాజకీయ వైరం ఉండేది. అయినప్పటికీ నేతలను ముందస్తుగా హౌస్ అరెస్టులు చేయడం, నేరచరిత్ర కలిగిన వారిని బైండ్‌ఓవర్ చేసి పోలింగ్ రోజున పోలీసుస్టేషన్‌లోనే ఉంచేవారు. తద్వారా పోలింగ్‌కు విఘాతం కలగకుండా చూసేవారు. 2019 వరకు కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. అప్పట్లో కూడా మాచర్లలో పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి, జూలకంటి బ్రహ్మారెడ్డి ఉన్నారు. వీరిని కూడా పోలింగ్ రోజున స్టేషన్, హౌస్ అరెస్టు చేసేవారు. ఇక ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న అభ్యర్థుల వెంట షాడో పార్టీలను పెట్టి ప్రతీ కదలికని వీడి యో తీసేవారు. దాంతో వారు కూడా పోలింగ్ బూత్‌లలోకి ప్రవే శించడానికి భయపడేవారు. 2019 నుంచి ఈ ఏడాది మార్చి వర కు వైసీపీ నేతలు ముఖ్యంగా పల్నాడులో వారి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. మాచర్ల, గురజాల, పెదకూరపాడు నియోజ కవర్గాల్లో ప్రతిపక్షాలకు చెందిన పలువురిని పొట్టన పెట్టుకొన్నారు. వైసీపీకి వ్యతిరేకంగా ఏ కార్యక్రమం చేపట్టినా దాడులు చేయడం పరిపాటిగా మారింది. అయినా ఎక్కడా వారిపై పోలీసులు తీవ్ర నేరారోపణల కింద కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. ఆఫీసులు తగలబెట్టినా.. వాహనాలకు నిప్పు పెట్టినా చోద్యం చూశారు. ఎప్పుడైతే ఎమ్మెల్యేల ఆఫీసులు, ఇళ్లకు ఐఏఎస్, ఐపీ ఎస్ అధికారులు వెళ్లడం ప్రారంభించారో అప్పుడే అధికారులకు ఉన్న పవర్ తగ్గిపోయింది. సీఎం జగన్ పర్యటన ఉంటే చాలు ఆ పార్టీ నేతలు ఏకంగా కలెక్టరేట్‌కు వచ్చి మీటింగ్‌లు పెట్టేవారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. టీడీపీ ప్రభుత్వ హయాం లో ఎక్కువగా టీడీపీ నేతలనే పోలీసులు కేసులు పెట్టి జైలులో పెట్టా రు. ఎస్పీగా సీతారామాంజనేయులు ఉన్న సమయంలో టీడీపీ నేతల నే ఎక్కువ సంఖ్యలో డార్మెటరీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఒక అపార్టు మెంట్ సెల్లార్ విషయంలో ఏకంగా టీడీపీ మేయర్‌నే అప్పటి పోలీసు లు అరెస్టు చేశారు. నియోజకవర్గాలకు సంబంధించి ఏమైనా సమస్య లు చెప్పాలన్నా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ ఆఫీసులకు ఎమ్మె ల్యేలు వచ్చేవారు. చివరికి మంత్రి అయినా సరే ప్రభుత్వ అతిథిగృ హంలో కలిసే వారే తప్ప వారిళ్లు, ఆఫీసులకు వెళ్లేవారు కాదు. ఈ కారణంగానే శాంతిభద్రతలు అదుపులో ఉండేవి. 17 అసెంబ్లీ నియోజ క వర్గాలు కలిగిన జిల్లా అయినా సమర్థంగా ఎన్నికలు నిర్వహించే వారు. ఇప్పుడు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకే జిల్లాలు పరిమితం అయినప్పటికీ హింస పేట్రేగిపోతోన్నది. జిల్లాలను విభజిస్తే పరిపాలన సౌలభ్యం ఎంతో ఉంటుందని చెప్పిన కబుర్లు ఉత్తవేనని తేలిపోయాయి. ప్రధాన మంత్రి పాల్గొన్న సభలోనే సెక్యూరిటీ లోపాలు తలెత్తాయి. ఆ సంఘటన నుంచి కూడా గుణపాఠం నేర్చుకోలేదు. ఎన్నిలకు ముందు జరిగిన దాడులను పరిగణనలోకి తీసుకోకుండా పల్నాడు జిల్లాలోని మాచర్ల, నరసరావుపేట, గురజాలలో తగిన చర్యలు తీసుకోవడం వలనే పోలింగ్ రోజున, ఆ తర్వాత కూడా కక్షలు కార్పణ్యాలు రగులుతూనే ఉన్నాయి.

అమరావతి ఆంధ్రప్రదేశ్‌కే ఐకానిక్

● 1613వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు




వెంకటపాలెం ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే 17: అమరావతి రాజ ధాని ఆంధ్రప్రదేశ్‌కే ఐకానిక్ అని, అభివృద్ధిరి కొనసాగించినట్లయితే యువ తకు లక్షల ఉద్యోగాలు అమరావతిలో లభించేవని, కాని సీఎం జగన్‌రెడ్డి మూడు రాజధానులని అమరావతిని నిర్వీర్యం చేయటంతో అన్నీ అవకాశాలు జారి పోయాయని, 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొ న్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్ర దేశ్ అంటూ రైతులు, మహిళలు, రైతు కూలీలు ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి చేస్తున్న ఆందోళనలు శుక్రవారం నాటికి 1613వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు, మహిళలు మాట్లాడారు. అమరావ తిని మూడు ముక్కలు చేయటానికి ప్రధాన కారణం జగన్‌రెడ్డి స్వప్ర యోజనాల కోసమని పేర్కొన్నారు. ఈ కుట్ర బయట పడటంతో.. అభివృద్ధి కోసం మూడు రాజధానులు అంశం తెచ్చానని చెపుడుతున్నాడ న్నారు. పరిపాలనా వికేంద్రీకరణ కాకుండా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తే రాష్ట్రం ఎప్పుడో బాగుపడేదన్నారు. వైసీపీ వాళ్ల సొంత ప్రయోజ నాల కోసం మూడు అంటూ అభివృద్ధికి ఆటంకం కలిగించారన్నారు. మూడు ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు తీసుకొచ్చి రాజకీయంగా లాభ పడాలని మూడు ముక్కలాట పెట్టారన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు



అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	158, 167,178
చికెన్ విత్ స్కిన్	306.00
చికెన్ స్కిన్ లెస్	316.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

సింహవాహనంపై కొలువుతీరిన భావదేవుడు


సింహవాహనంపై ఊరేగుతున్న భావదేవుడు

బాపట్ల, మే 17 : పట్టణంలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీమత్సు సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత క్షీర భావన్నారాయణస్వామి 1431వ నవాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారు సింహ వాహనంపై కొలువుతీరారు. అర్చకస్వాములు శ్రీనివాసుల విఖన సమూర్తి, నల్లూరి విజయసారధి, నల్లూరి పాంచజన్యం, బృందావనం గోపిచంద్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారిని సింహవాహనంపై నగరోత్సవం చేశారు.

శ్రీ ఐశ్వరాంబిక మహాదేవిగా శ్రీబగళాముఖి అమ్మవారు

పిట్టలవానిపాలెంమే 17 : మండల పరిధిలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారి శతజయంతి తిరునాళ్ళ మహోత్సవాలు సందర్భంగా శ్రీబగళాముఖి అమ్మవారు శ్రీ ఐశ్వరాంబిక మహాదేవి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు విశేష పూజా కార్యక్రమాలు, బాల భోగం సమర్పణ, భవనంవారిపాలెం, చౌడిపాలెం గ్రామంలో ఘటం, పావనం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షుడు మోదుగుల ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. ఆలయ సీనియర్ సహాయకులు కొండవీటి శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


శ్రీ ఐశ్వరాంబిక మహాదేవి అలంకరణలో శ్రీబగళాముఖి అమ్మవారు


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ

ఉద్యోగులకు బీపీ, రక్త పరీక్షలు

బాపట్ల,మే 17 : కలెక్టరేట్‌లో పని చేస్తున్న ఉద్యోగులందరికి శుక్రవారం బీపీ, రక్త పరీక్షలు నిర్వహించారు. జాతీయ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ఆరోగ్య సేవలలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 130 మంది ఉద్యోగులకు బీపీ పరీక్షలు, 79 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రపంచ హైపర్ టెన్షన్‌డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం.సౌజన్య, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి.బ్రహ్మం, మరియమ్మ, ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు. దీనిపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమాజహితుడు ఈఎల్ నారాయణ సేవలు చిరస్మరణీయం

● ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు

బాపట్ల, మే 17 : సమాజహితమే పరమావధిగా జీవించిన నిస్వార్ధ సేవాపరులు ఈఎల్ నారాయణ చిరస్మరణీయులని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. పట్టణంలోని టౌన్‌హాలులో శుక్రవారం ఈఎల్ నారాయణ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో సాయిబాబు మాట్లాడుతూ ఊరు బాగు గురించి, నలుగురి క్షేమం గురించి నిరంతరం తపించిన వ్యక్తి ఈఎల్ నారాయణ అని అన్నారు. విజ్ఞాన సమితిని ప్రారంభించి సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేశారన్నారు. విశ్వభారతి నెలకొల్పి బాలల బంగారు భవిష్యత్తు కొరకు పాటుపడ్డారన్నారు. వినియోగదారుల హక్కులపై పలువురికి అవగాహన కల్పించారన్నారు. ఫీల్మ్ క్లబ్ ద్వారా అందరికి మానసిక వికాసానికి దోహదపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.బ్రహ్మయ్య, న్యూస్ పేపర్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ఈఎల్ నారాయణ పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ.సాయిబాబు, కె.బ్రహ్మయ్య తదితరులు

బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని స్వతంత్ర అభ్యర్థిని ఫిర్యాదు

బాపట్ల,మే 17 : ఎన్నికల రోజు పోలింగ్‌బూత్‌ను పరిశీలించటానికి వెళ్ళిన తనపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారంటూ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిని దోనేపాటి షాలిని శుక్రవారం చందోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలింగ్ రోజున ఖాజీపాలెం పంచాయతీ మండేవారిపాలెం 193వ పోలింగ్‌బూత్‌ను పరిశీలించటానికి వెళ్ళిన సమయంలో ఎమ్మెల్యే కోన రఘుపతి అనుచరులు కుంతం ప్రసన్నరాజు, బొలిమేర అమరబాబు, పేరలి రుషివర్మ, తుమ్మాటి నాగరాజు, జంగం మహేష్, బెజ్జం సుధీర్, చేబ్రోలు రవితేజ, మరికొందరు కలిసి ఎలక్షన్ అయిన తర్వాత నిన్ను చంపి మురికికాల్వలో పడేస్తామంటూ బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై పోలింగ్‌బూత్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజీలో రికార్డు అయినట్లు ఆమె పేర్కొన్నారు. వారి వల్ల తనకు ప్రాణహాని ఉంది కావున రక్షణ కల్పించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని షాలిని ఫిర్యాదు చేశారు. కాగా ఈ విషయమై చందోలు ఎస్సై టి.అనీల్‌ను వివరణ కోరగా ఫిర్యాదు చేశారని దీనిపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

కప్పలవారిపాలెం పంట కాల్వలో ఇసుక అక్రమ తవ్వకం


బాపట్ల మండలం కప్పలవారిపాలెం పంట కాల్వ ఇసుకను అక్రమంగా తవ్విన చిత్రం

బాపట్ల రూరల్, మే 17 : బాపట్ల మండలం కప్పలవారిపాలెం గ్రామంలోని పంటకాల్వకు ఉన్న ఇసుకను అక్రమంగా తవ్వుకుంటూ పొలాలలోకి మెరక వేసుకుంటున్నారు. రాత్రుల సమయంలో ఎక్స్‌కవేటర్‌లతో కాల్వకట్టలు తవ్వుకొని ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకను దొంగలిస్తున్నారు. అకాల వర్షాలు పడుతున్న సమయంలో పంటకాల్వ ఇసుక కట్టలను అక్రమంగా తవ్వుకుంటే కాల్వకట్టలు తెగిపోయే పరిస్థితి నెలకొంది. అనుమతులు లేకుండా ఇలా ఇసుక తవ్వకాలు జరుపుతున్నప్పటికి సెబ్ అధికారులు చర్యలు తీసుకోవటంలేదు. ప్రభుత్వ భూమి కాల్వ కట్టలను అక్రమార్కులు కొట్టేస్తున్నప్పటికి ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవటంలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

వేమూరు, మే 17 : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈనెల 13వ తేదీన మండలంలోని చావలి గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో దళితవాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ఒక సామాజిక వర్గానికి చెందిన పది మంది వ్యక్తులు ఆ ఇద్దరిని గాయపరిచారు. దీనిపై క్షతగాత్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 14వ తేదీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఘర్షణపై నివేదిక సమర్పించే ప్రక్రియలో భాగంగా డీఎస్పీ మురళీకృష్ణ శుక్రవారం చావలి గ్రామానికి విచ్చేసి కేసుపై విచారణ జరిపారు. ఆయన వెంట ఎస్సై రాజశేఖర్ ఉన్నారు.


రేపల్లెలోని బసవేశ్వర థియేటర్ పక్కరోడ్డులో వర్షానికి జలమయమైన రహదారి


రేపల్లె బస్టాండ్ రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

తీరంలో భారీ వర్షం

● అర్ధరాత్రి నుంచి మధ్యాహ్నం వరకు కురిసిన వర్షం
● రహదారులన్నీ జలమయం
● పాదచారులు, వాహనదారుల ఇక్కట్లు


పాత స్టేట్‌బ్యాంక్ రోడ్డులో జలమయమైన రహదారులు

రేపల్లె, మే 17 : తీరప్రాంతంలోని రేపల్లె నియోజకవర్గంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడటంతో తీరం చల్లబడింది. గత వారం రోజులుగా తీరంలో ఎడతెరిపిలేని ఎండలు, వడగాలులు వీస్తున్నాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు ఈదురుగాలులతో కూడిన భారీవర్షం ఎడతెరిపి లేకుండా మధ్యాహ్నం వరకు కురిసింది. దీంతో పట్టణంలోని రహదారులన్నీ జలమయమయ్యాయి. ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. రేపల్లె టౌన్‌లో 18.9 మి.మీ, నిజాంపట్నంలో 41.1 మి.మీ, నగరంలో 50.4 మి.మీ, చెరుకుపల్లి మండలంలో 9.1మి.మీ వర్షపాతం నమోదైంది. పట్టణంలోని బస్టాండ్ రోడ్డు, పద్మా టాకీస్‌రోడ్డు, బసవేశ్వర థియేటర్ రోడ్డు, పాత స్టేట్‌బ్యాంక్ రోడ్డులో వర్షపు నీరు మోకాలు లోతు నిలబడటంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. పురపాలక సంఘం అధికారులు డ్రెయిన్‌లో పూడికతీతలు తీయకపోవటంతో చిన్నపాటి వర్షానికే రహదారులన్నీ జలమయమవుతున్నాయని మున్సిపల్ అధికారులు మాత్రం వాటిమీద దృష్టి సారించిన దాఖలాలు లేవు. వర్షాకాలం సమీపిస్తుండటంతో మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయిన్‌లో పూడికలు తీయాలని పట్టణ వాసులు కోరుతున్నారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో అంటువ్యాధులు విజృంభించకుండా బ్లీచింగ్ చల్లాలని కోరుతున్నారు.


భారీ వర్షంతో అబ్బన గూడవల్లి రోడ్డులో నిలిచిన వర్షపు నీరు

వేమూరు మండలంలో...

వేమూరు, మే 17 : మండల పరిధి గ్రామాల్లో శుక్రవారం ఉదయం భారీ వర్షం కురిసింది. రెండు గంటల పాటు కురిసిన కుండపోత వర్షానికి రోడ్లు, కాలనీలు జలమయమయ్యాయి. మైనర్ గ్రామాలకు వెళ్ళే మార్గాలు పూర్తిగా దెబ్బతిని ఉండటం వల్ల ఆ రోడ్డు మార్గాల్లోని గుంతల్లో వర్షపు నీరు నిలవడం వల్ల వాహన చోదకులకు ఇబ్బంది కలిగింది. పల్లపు ప్రాంతాల్లోని జగనన్న కాలనీలలో కూడా నీరు నిలబడింది. పలు గ్రామాల్లో మురుగునీటి కాలువలు నిండి ఆ నీరు రోడ్డుపైకి చేరింది. గ్రామ పంచాయతీల కార్యదర్శులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా గ్రామాల్లో తక్షణ చర్యలు తీసుకున్నారు.


చదలవాడ-కుచ్చెళ్ళపాడు రోడ్డు మార్గంలో నిలిచిన వర్షపు నీరు

బాపట్లలో భారీ వర్షపు జల్లులు

బాపట్ల,మే 17 : బాపట్లలో రెండురోజులుగా వర్షం కురుస్తున్నది. గురు,శుక్రవారాలలో తెల్లవారుజాము నుంచి భారీ వర్షపు జల్లులు పడుతున్నాయి. వర్షం కారణంగా పట్టణంలో డ్రైనేజి సౌకర్యం లేని కాలనీలలో రోడ్లపై వర్షపునీరు నిలిచింది. రోడ్ల పక్కనే పడేసిన చెత్తాచెదారం వర్షపునీటితో తడిచి దుర్గంధం వెదజల్లుతున్నది. మున్సిపల్ అధికారులు శానిటేషన్ పనులను నామమాత్రంగా చేస్తున్నారు. ఎన్నికల డ్యూటీ పేరిట పట్టణ ప్రజలకు సేవలందించే విషయంలో నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తున్నారు. వర్షంతో వాతావరణం చల్లబడినప్పటికి శానిటేషన్ పనులు సరిగ్గాలేక వ్యాధుల బారిన పడుతామని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

వర్షాలతో రహదారులు మరింత అధ్వానం

● గోతుల్లో నిలిచిన వర్షపు నీరు


రావికంపాడు లింకురోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

కొల్లూరు, మే 17 : అకాల వర్షాలతో రహదారులు మరింత అధ్వానంగా మారాయి. రోడ్లపై ఏర్పడిన గోతుల్లో వర్షపు నీరు నిలబడటంతో ఎక్కడ గోతులు ఉన్నాయో తెలియక వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. కొల్లూరు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామీణ ప్రాంత రహదారులు మరింత దెబ్బతిన్నాయి. ముఖ్యంగా తెనాలి ప్రధాన రహదారి నుంచి రావికంపాడు వెళ్లే లింకు రోడ్డు గోతులు ఏర్పడటంతో పాటు కంకర రాళ్లు లేచిపోయాయి. దీంతో ఆ రహదారిలో ప్రయాణం నరకప్రాయంగా మారింది. బొద్దులూరుపాడు వెళ్లే లింకు రోడ్డు పరిస్థితి అదే విధంగా ఉంది. ఈపూరు, చిలుమూరు నుంచి అనంతవరం మీదుగా తెనాలి వెళ్లే రహదారి పూర్తి గోతులమయంగా మారడంతో వాహన చోదకులు ఆ మార్గంలో ప్రయాణం చేయడానికి నానా తంటాలు పడుతున్నారు. కొల్లూరు కరకట్ట నుంచి ఆవులవారిపాలెం, పెసర్లంక గ్రామాలకు వెళ్లే రహదారి కూడా పూర్తి గోతులమయంగా మారింది. గతంలో ఈ రహదారిలో ఇసుక లోడుతో భారీ వాహనాలతో పాటు నిత్యం వందలాది ఇటుక లారీలు వెళుతుంటాయి. గత ఐదేళ్లలో ఈ అధ్వానంగా మారిన ఈ రహదారి గురించి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వర్షకాలంలో రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచి గోతులు ఎక్కడున్నాయో తెలియక వాహనదారులు పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలు. ఆవులవారిపాలెం నుంచి కిష్కిందపాలెం వరకు ఇటుక పరిశ్రమ విస్తరించి ఉండగా నిన్నమొన్నటి వరకు ఇటుక తయారీ కోసం మట్టి రవాణా చేయడంతో ఆయా రోడ్లపై మట్టి పేరుకుపోయింది. నిన్న మొన్న కురిసిన వర్షాలకు మట్టంతా బురదమయంగా మారి ఆ రహదారులపై వెళుతున్న వాహనదారులు జారి పడిపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. దోనేపూడి నుంచి పోతార్లంక వెళ్లే రహదారి కూడా పూర్తిగా దెబ్బతింది. ఈ ఐదేళ్ల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లోని రహదారుల స్థితి గురించి పలుమార్లు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి మేరుగు నాగార్జున దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఆయా రహదారులన్ని మరింత ప్రమాదభరితంగా మారాయి. మరికొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండటంతో మళ్లీ భారీ వర్షాలు పడితే వాహనదారులు ప్రమాదాలకు గురవుతారని, కావున జిల్లా పరిషత్, ఆర్ అండ్ బీ అధికారులు గ్రామీణ ప్రాంత రహదారులపై దృష్టి సారించి వాటికి మరమ్మతులు చేయాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


గాజుల్లంక, పోతార్లంక మధ్య బురదమయంగా మారిన రహదారి

ఆక్రమణకు గురైన సహకార సంఘ స్థలం

● కోట్ల విలువ చేసే స్థలంలో ఆక్రమణలు
● పట్టించుకోని అధికారులు

రేపల్లె, మే 17 : ఒకటి కాదు.. రెండు కాదు.. రూ.వందల కోట్ల విలువైన సహకార సంఘం స్థలంలో కొంతమంది నిరుపేదలు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇసుకపల్లిలోని నిజాంపట్నం రోడ్డులో సహకార సంఘానికి చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలం ఆక్రమణకు గురయ్యాయి. దళారుల బారి నుంచి రైతులను ఆదుకునేందుకు 1960 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం జిల్లాలో తొమ్మిది చోట్ల బియ్యం మిల్లులు, గోదాములు సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయి. దరిమిలా వీటి నిర్వహణ బాధ్యతను సహకార పాలకవర్గాలకు అప్పగించింది. పాలకవర్గ సభ్యుల స్వార్థం, అధికారుల అలక్ష్యం కారణంగా 20 ఏళ్ళ క్రితమే సగానికిపైగా మిల్లులు మూతపడ్డాయి.


నిజాంపట్నం రోడ్డులో నిరుపయోగంగా ఉన్న సహకార మిల్లు

అప్పటి నుంచి విలువైన ఈ స్థలాలు వినియోగంలో లేకపోవటంతో కొన్నిచోట్ల అక్రమార్కులు పాగా వేశారు.

సహకార శాఖ ఆధ్వర్యంలో రేపల్లె, ఇసుకపల్లి ప్రాంతాల్లో మిల్లులు, గోదాములు నిర్మించారు. ఇసుకపల్లి మిల్లు రేపల్లె-నిజాంపట్నం ప్రధాన రహదారి పక్కనే ఉన్నందున కొందరు గృహ యజమానులు ఆక్రమించుకున్నారు. మిల్లు పరిధిలో సుమారు అయిదు ఎకరాలు, ఇసుకపల్లి వీవర్స్ కాలనీలో ఎకరం స్థలం ఉంది. ఎకరం స్థలం రూ.20 కోట్లు పైనే ధర పలికే సహకార సంఘం స్థలం నిరుపయోగంగా ఉండటంతో సుమారు 40 కుటుంబాల వారు ఆ స్థలంలో పూరి గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. అటు సహకార సంఘ అధికారులు, ఇటు ప్రభుత్వం వారు ఆ స్థలాలపై దృష్టి సారించకపోవటంతో కోట్లాది రూపాయలు విలువ చేసే స్థలం ఆక్రమణలకు గురవుతుంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు మాత్రం వాటిపై దృష్టి సారించిన దాఖలాలు లేవు.


సహకార మిల్లు స్థలంలో అక్రమంగా వేసుకున్న గృహాలు

వాసవీమాత జయంతి రథోత్సవాలు ప్రారంభం

భట్టిప్రోలు, మే 17 : భట్టిప్రోలులో ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి, 9వ రథోత్సవ ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం దేవస్థానం బావి వద్ద పూజలు చేసిన ఆర్యవైశ్య మహిళలు, కన్యలు భూగర్భజలాలను బిందె తీర్థం పట్టుకొని దేవస్థానం వద్ద నుంచి అమ్మవారి చెట్టు వరకు ఊరేగింపు అనంతరం అమ్మవారి మూల విరాట్‌కు అభిషేకానికి బిందె తీర్థంను వినియోగించారు. మూల విరాట్‌కు నవరస సహిత పంచామృతాలతో సహస్ర కలశాభిషేకం చేశారు. మహిళా కమిటీ సభ్యులు వాసవి అమ్మవారికి సహస్రనామ పారాయణం గావించారు. దేవస్థాన మహిళా కమిటీ ఆధ్వర్యంలో రాత్రి వాసవీమాతకు మల్లెపూలతో మహిళలు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం అమ్మవారి దివ్య రథోత్సవం వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తూనుగుంట్ల సాయిబాబా చెప్పారు.


వాసవీ అమ్మవారికి బిందె తీర్థాన్ని తీసుకువస్తున్న ఆర్యవైశ్య మహిళలు, కన్యలు

భక్తిశ్రద్ధలతో అంకమ్మతల్లి జాతర ఉత్సవాలు


పూజలందుకున్న మూలవిరాట్ అంకమ్మతల్లి

భట్టిప్రోలు, మే 17 : కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరుగాంచిన అంకమ్మతల్లి జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. మండలంలోని కోనేటిపురం పంచాయతీ శివారు జంపనివారిపాలెంలో ఉన్న శ్రీ అంకమ్మ తల్లి కొలుపుల్లో భాగంగా శుక్రవారం ఉదయం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. మహిళలు అమ్మవారికి పూలు, పండ్లు, చీరలు సమర్పించుకుని మొక్కుబడులు చెల్లించారు. అమ్మవారి కొలుపులకు మండలంలోని భట్టిప్రోలు, ఐలవరం, సూరేపల్లి, వేమవరం, కోనేటిపురం, తాతావారిపాలెం, పడమటపాలెం, పల్లెకోన గ్రామాలతో పాటుగా ప్రక్క మండలాల నుంచి భక్తులు ట్రాక్టర్లతో తరలివచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సుమారుగా 10 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. కొలుపులకు సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు దేవస్థానం ప్రాంగణంలో అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఎస్‌ఐ కె.శ్రీనివాసరావు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించగా ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సవాలను దేవాలయ కమిటీ సభ్యులు పర్యవేక్షణ గావించారు.

అదుపు తప్పిన కంటైనర్.. తృటిలో తప్పిన ప్రమాదం

బాపట్ల, మే 17 : మండలంలోని నందిరాజుతోట గ్రామం వద్ద శుక్రవారం కంటైనర్ అదుపు తప్పింది. నేషనల్ హైవే రోడ్డుపై వేగంగా వస్తున్న కంటైనర్ బైక్‌ను తప్పించబోయి పక్కకు దూసుకెళ్ళింది. రోడ్డుపక్కనే డ్రైనేజి దాటి దుకాణాలపైకి దూసుకెళ్ళే సమయంలో విద్యుత్ స్తంభం అడ్డుగా ఉండటంతో ఆగిపోయింది. దీని వల్ల ప్రమాదం తప్పింది. లేకుంటే దుకాణాలపైకి దూసుకెళ్ళి ఎంతో ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. బాపట్ల-కర్లపాలెం రోడ్డును హైవేరోడ్డుగా అభివృద్ధి చేసిన తర్వాత వాహనాల వేగం పెరిగింది. దీనికితోడు నందిరాజుతోట-పిన్నిబోయనవారిపాలెం అడ్డరోడ్డు దగ్గర వాహనాలు అడ్డురావటం పరిపాటిగా మారింది. ఇక్కడ వేగాన్ని నియంత్రించే విధంగా చర్యలు చేపట్టకపోవటం వల్ల నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. అధికారులు దీనిపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.


అదుపు తప్పిన కంటైనర్‌ను బయటకు తీస్తున్న క్రేన్

నేడు, రేపు విద్యుత్‌కు అంతరాయం

రేపల్లె, మే 17 : బాపట్ల నుంచి రేపల్లె వచ్చే 132 కేవీ లైన్‌లో లైన్లు మార్పుట వలన తెనాలి-రేపల్లె మధ్య ప్రాంతంలో 18, 19 తేదీల్లో వివిధ సమయాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నదని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి చిరంజీవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల దగ్గర హైవే క్రాసింగ్ వరకు హైటవర్లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. విద్యుత్ వైర్లు మార్చనున్నట్లు తెలిపారు.

నగరం పరిధిలో....

నగరం గ్రామంలో శనివారం 132 కేవీ రేపల్లె సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం నగరం మండలం నిజాంపట్నం మండలంలోని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.


రేపల్లె పట్టణం, మండలంలో...

రేపల్లె పట్టణంలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో రేపల్లె, బాపట్ల లైన్లు మరమ్మతుల కారణంగా రేపల్లె టౌన్, రేపల్లె మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.శ్రీనివాసరావు తెలిపారు.

అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమం

కర్లపాలెం, మే 17 : అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంవీ రాజుపాలెంలో నిరుపేద కుటుంబానికి 10 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు, దుప్పట్లు అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థికసాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ బాషా, సయ్యద్ అజీజ్‌బాబు, షేక్ జానీబాషా, షేక్ కరిమా, పఠాన్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.


నిరుపేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు



ఓ మగ్గంపై సగంలో ఆగిన నేత చీర పని

వర్షాలతో ఆగిన మగ్గం

తడి వాతావరణంతో సాగని చేనేత పనులు

చీరాల, మే 17 :సృజనకు మారుపేరు చేనేత . అలానే వాతావరణం సక్రమంగా ఉంటనే మగ్గంపై పోగు అతికేది. లేదంటే పని సాగదు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మగ్గం పని ఆగింది. వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉండటం అందుకు కారణం. చీరాల నియోజకవర్గంలో సుమారు 8వేల మగ్గాలు ఉన్నాయి. గతంలో గుంత మగ్గాలు ఎక్కువగా ఉండేవి. వర్షాల సమయంలో మగ్గాల గుంతల్లోకి వర్షపునీరుచేరి రోజుల తరబడి పనినష్టం కలిగేది. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. మగ్గాల డిజైన్లు మారాయి. చాలా వరకు జాకార్డు రకం మగ్గాలు, మోటారు మగ్గాలు వినియోగంలోకి వచ్చాయి. అయినప్పటికి ఆ మగ్గాలకు కూడా సరైన వాతావరణం ఉంటేనే పనిసాగేది. గాలిలో తేమశాతం ఎక్కువగా ఉన్నా, ఎండవేడిమి ఎక్కువగా ఉన్నా పోగు అతకదు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులతో నేతన్నలు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని గంటల పాటు వర్షం జల్లులు ఆగకుండా పడుతూనే ఉన్నాయి. వర్షం ఆగిన తరువాత ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీంతో పని సాగే పరిస్థితి లేకుండా పోయిందని నేతన్నలు చెప్తున్నారు. ఈ క్రమంలో చేనేత సహకార సంఘాల్లో కూడా సభ్యులకు పని ఆగిందని చెప్తున్నారు. సహకారం రంగంలో ఉన్నవారికే పని దొరకని పరిస్థితి ఉంటే, ఇక సహకారేతర రంగంలో ఉన్న సామాన్య చేనేత కార్మికుడికి పని దొరకటం ఇంకా కష్టతరం. కూలీలుగా షావుకార్ల వద్ద పనిచేసేవారు కొంతమంది. ఒకింత ఆర్థిక స్థితి ఉంటే ఎంట్లు(నూలు) అరువు తెచ్చుకుని తమ మగ్గాలపై నేతనేస్తారు. తయారైన వస్త్రాలను విక్రయించిన తరువాత ఎంట్లు అరువు ఇచ్చినవారికి బాకీ చెల్లిస్తారు. బాకీపోను మిగిలిన సొమ్ముతో జీవనం సాగిస్తుంటారు. అయితే మంగు వాతావరణం ఉన్నప్పుడు షావుకార్లు కూడా ఎంట్లు అరువు ఇవ్వరు. దీంతో ఒక్కో సందర్భంలో అప్పులు చేయాల్సిన పరిస్థితి. తీసుకున్న అప్పుకు వడ్డీతో చెల్లించేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.

కొనసాగుతున్న బెట్టింగులు

● అత్యధిక శాతం టీడీపీ మెజార్టీ పైనే..

అద్దంకి, మే17: సార్వత్రిక ఎన్నికలు ముగిసి 4 రోజులు దాటినా ఇంకా బెట్టింగుల జోరు మాత్రం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై ఇరుపార్టీల నేతలు ఎవరి ధీమా వారిదేగా బెట్టింగులు పెడుతున్నారు. ఇక అద్దంకి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే బెట్టింగులు మొదలయ్యాయి. ఎన్నిలు ముగిసిన తరువాత 4 రోజులుగా రెండు పార్టీల నాయకులు గ్రామాల వారీగా లెక్కలు వేసుకొని బెట్టింగులకు సిద్ధపడుతున్నారు. టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ విజయం విషయంలో తక్కువ బెట్టింగులు జరుగుతుండగా, 15 వేల మెజార్టీ చుట్టూ ఎక్కువ బెట్టింగులు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక మండలాల వారీగా కూడా మెజార్టీలపై ఎక్కువ బెట్టింగులు సాగుతున్నట్లు సమాచారం. గ్రామాలలో కూడా కొంతమంది బెట్టింగులు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు బెట్టింగులు కొనసాగే అవకాశం ఉంది.



వృద్ధులకు గొడుగులు, పండ్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

వృద్ధులకు గొడుగులు, పండ్లు పంపిణీ

పర్చూరు, మే 17: రోటరీ క్లబ్‌ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక ఆశ్రయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శుక్రవారం వెలగా చార్వాణి(ఎన్ఆర్ఐ) ఆర్థిక సహకారంతో గొడుగులు, పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. దీనితోపాటు ఆశ్రమంలోని వృద్ధులకు ఉపయోగపడేవిధంగా రూ.10వేల విలువచేసే బీరువాను కూడా అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాస రావు మాట్లాడుతూ నిరాదరణకు గురైన వృద్ధుకు చేయూతనందించటం బాధ్యతగా గుర్తించాలన్నారు. సామాజిక సేవాకార్యక్రమాలే లక్ష్యంగా రోటరీ చేస్తున్న కృషికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి పంటి సదానందరెడ్డి, రొటేరియన్ పాబోలు ఉదయభాస్కర్, పోలిశెట్టి చంద్రశేఖర్‌రావు, పాబోలు వెంకన్న, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వర్షంలో పరీక్షలు రాసేందుకు వెళుతున్న విద్యార్థులు

ప్రశాంతంగా ఏపీఈఏపీ సెట్ పరీక్షలు

చీరాల, మే 17 : సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీఈఏపీ సెట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. 23వ తేదీ వరకు కొనసాగుతాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వనమా రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం మొదటి షిఫ్ట్‌లో 245 మందికి గాను 226 మంది, సాయంత్రం షిఫ్టులో 247 మందికి గాను 235 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగదీష్ తెలిపారు. ఉదయం వర్షంను సైతం లెక్కచేయకుండా హాజరైన విద్యార్థులకు కళాశాల నిర్వహకులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

9.3 మి.మీ వర్షపాతం

ఒంగోలు(కలెక్టరేట్), మే 17 : జిల్లాలోని పలు మండలాల్లో గురువారం ఒక మోస్తరు వర్షం కురిసింది. శుక్రవారం ఉదయానికి 24 గంటల వ్యవధిలో 9.3 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. ఒంగోలులో అత్యధికంగా 56.4 మి.మీ కురిసింది. వెలిగండ్ల మండలంలో 48.2మి.మీ, పీసీపల్లిలో 34.4, హనుమంతునిపాడులో 28.4, కొండపిలో 22.8, సింగరాయకొండలో 18.8 మి.మీ, సంతనూతలపాడులో 18.6మి.మీ కురిసింది. మిగతా మండలాల్లో కొద్దిపాటి జల్లులు పడ్డాయి.

వేట సాగక... పూట గడవక..

నాచు, తూటు కాడతో ఎదుగుదల లేని చేపలు
పెట్టుబడులు కూడా రాక తీవ్ర నిరాశ
భవనాసి జాలర్ల విలవిల



భవనాసి చెరువులో పెరిగిన నాచు



వెలవెలబోతున్న భవనాసి చెరువు ఒడ్డున ఉన్న చేపల విక్రయశాలలు

అద్దంకి, మే17: భవనాసి చెరువులో వేట సాగించే జాలర్లు విల విల్లాడిపోతున్నారు. శింగరకొండ సమీపంలోని భవనాసి చెరువు ఆధారంగా అద్దంకి మండలంలోని గోపాలపురం, చక్రాయపాలెం, వెంపరాల, శింగరకొండపాలెం, కలవకూరు, గుర్రంవారిపాలెం, శంఖవరప్పాడు, అద్దంకి పట్టణంలోని శ్రీరామ్‌నగర్, రామకృష్ణాపురంలకు చెందిన సుమారు 200 కుటుంబాలు చేపల వేట సాగిస్తుంటారు. మత్స్యశాఖ ఆధీనంలో ఉండే భవనాసి చెరువులో గతంలో పెద్ద మొత్తంలో చేప పిల్లలు పోసే వారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా అంతంతమాత్రంగానే చేప పిల్లలు పోస్తున్నారు. దీంతో జాలర్ల సొసైటీ ఆధ్వర్యంలో సొంతంగా చేప పిల్లలను కొనుగోలు చేసి పోస్తున్నారు. అదే సమయంలో వలలు, పడవల మరమ్మతులకు కలపి ఒక్కో జాలరి సుమారు 20 నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి అవుతుంది. ఏటా ఏప్రిల్ నెలలో వేట ప్రారంభిస్తే మూడు, నాలుగు నెలల పాటు వేటకు ఢోకా ఉండదు. ఖర్చులు పోను 50 వేల రూపాయల వరకు ఆదాయం వస్తుంది. కాని గత రెండు సంవత్సరాల నుంచి భవనాసి చెరువు లో జాలర్లకు కన్నీరే మిగులుతోంది. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాక ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా భవనాసి చెరువులో దట్టంగా పెరిగిన తూటు, నాచు వల్ల చేప పిల్లల ఎదుగుదల లేక పోగా ఎక్కువ శాతం పిల్లలు చనిపోతున్నాయి. దీంతో వేట సాగించే సమయానికి చేపలు లేక ఒట్టి చేతులతో వెనుతిరిగి రావాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. మూడు, నాలుగు నెలల పాటు సాగాల్సిన వేట చేపలు లేక నెల రోజులకే చెరువు ఖాళీ అవుతోంది. వేట సాగిన రోజులలో కూడా ఎదుగుదల లేని చేపలు వస్తుండటంతో ధర కూడా అంతంత మాత్రంగానే ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఒక్కో జాలరి కుటుంబం పట్టుమని 10 వేల రూపాయలకు కూడా చేపల అమ్మకాలు సాగని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా భవనాసి చెరువు ఆధారంగా వేట సాగించే 200 కుటుంబాలు సుమారు కోటి రూపాయలు నష్టపోతున్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో కూడా నీరు లేక వేట సాగక పోవటం, ఇటు భవనాసి చెరువులో వేట సాగినా చేపలు లేక జాలర్ల కుటుంబాలు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన

పలుచోట్ల ప్రత్యేక పూజలు, అన్నదానాలు

అద్దంకి, మే17: పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 331 ఆరాధన ఉత్సవాలు సందర్భంగా పలు బ్రహ్మంగారి దేవాలయాలలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని శాంతినగర్(కలవకూరు డొంక) వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అద్దంకి, బల్లికురవ మండలాలలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వేల సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని కాకాని



ఇంకొల్లులో ఊరేగిస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆరాధనోత్సవాల జెండా

పాలెంలో బ్రహ్మంగారి దేవాలయంలో వేదపండితులు బొప్పూడి కోటేశ్వరరావు, సత్తెనపల్లి శ్రీ శైలం ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు. దేవస్థానం కమిటీ సభ్యులు కొండపల్లి బ్రహ్మానందం, చెన్నుపల్లి శ్రీనివాసాచారి, ఉండవల్లి కృష్ణారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కన్నెబోయిన అనంతలక్ష్మి, బాల వీరయ్య, నాగులపాడు సొసైటీ అధ్యక్షుడు మానికొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలోని బ్రహ్మంగారి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మార్టూరులో..

మార్టూరు : వీర బ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం మార్టూరులోని గన్నవరం రోడ్డు దండుదారి వద్ద వీర బ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర బ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ దంపతుల మూలవిరాట్టులను ప్రత్యేకంగా అలంకరణ చేశారు. నాలుగు రోజులు నుంచి మార్టూరు, గన్నవరం, యనమదల, బొబ్బేపల్లి గ్రామాలలో ప్రత్యేక వాహనంపై స్వామి వారి జెండాను ఊరేగింపు చేశారు. అనంతరం ఉదయం దేవస్థానంలో జెండాను ఎగుర వేశారు. తరువాత స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాలనుంచి భక్తులు విశేషంగా తరలి వచ్చారు. అనంతరం కమిటీ సభ్యులు భారీగా అన్నదానం చేశారు.

ఇంకొల్లులో..

కొణికి(ఇంకొల్లు) : మండలంలోని కొణికి, ఇంకొల్లు గ్రామాలలో శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ ఆరాధన మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి గ్రామంలో స్వామివారి జెండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకొల్లులో నాగులచెరువు వద్దకొణికిలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు మచ్చు నాగేశ్వరరావు, నారాయణం మురళి ప్రత్యేక పూజలు చేయగా కొణికి గ్రామంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహస్వామి, లక్ష్మణాచారి, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



అద్దంకి మండలంలోని శాంతినగర్ వద్ద బ్రహ్మంగారి దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామి వారు



మార్టూరులో ప్రత్యేక అలంకరణలో వీర బ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ దంపతులు



రాష్ట్ర సహాయ ఎన్నికల అధికారి కోటేశ్వరరావుకు ఫిర్యాదు చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి తేళ్ల రాంబాబు

ఆమంచిపై ఇండిపెండెంట్ అభ్యర్థి ఫిర్యాదు

చీరాలటౌన్, మే 17 : ఎన్నికల సమయంలో చీరాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ చేసిన అఘాయిత్యాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చీరాల ఇండిపెండెంట్ అభ్యర్థి తేళ్ల రాంబాబు కోరారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని రాష్ట్ర సహాయ ఎన్నికల అధికారి పి.కోటేశ్వరరావును రాంబాబు కలిశారు. ఈసందర్భంగా ఆమంచిపై రాతపూర్వకంగా తయారు చేసిన ఫిర్యాదు పత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఒకవైపు పోలింగ్ జరుగుతుండగా మరోవైపు పలువురిపై ఆమంచి దాడులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అంతేకాకుండా గతంలోను ఆమంచిపై పలు కేసులున్నాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారిని రాంబాబు కోరారు.

ఈవీఎంలకు పటిష్ట భద్రత కల్పించాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్

ఒంగోలు(కలెక్టరేట్), మే 17: రాష్ట్రంలో పోల్ ఎలక్ట్రానిక్ యంత్రాలకు పటిష్టమైన భద్రత కల్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. సచివాలయం నుంచి శుక్రవారం సాయంత్రం ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిలు జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖేష్‌కుమార్‌మీనా మాట్లాడుతూ ఈవీఎంలకు పటిష్ట భద్రత కల్పించడంతో పాటు స్ట్రాంగు రూముల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కలెక్టర్లు, ఎస్పీలు ప్రతిరోజు వాటిని సందర్శించాలన్నారు. రాష్ట్రంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బయట, లోపల సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్‌సుమిత్‌సునీల్, జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో శ్రీలత, ఆర్వోలు సుబ్బారెడ్డి, లోకేశ్వరరావు, నాగజ్యోతి, జాన్‌ఇర్విన్, కుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కరువు, తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

ఖరీఫ్ సాగుకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ, విత్తనాలు ఇవ్వాలి ● ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రసాద్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

ఒంగోలు(కలెక్టరేట్), మే 17: గత ఏడాది వచ్చిన కరువు, మిచౌంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేవీవీ.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది ఖరీఫ్‌లో రైతులకు జరిగిన నష్టాన్ని ఇప్పటి వరకు విడుదల చేయకపోవడం దారుణంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వం అయితే ఏకంగా ఎన్నికల రెండు రోజుల ముందు రైతుల అకౌంట్లోకి డబ్బులు విడుదల చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని చూసిందని, అయితే దీనిని గుర్తించిన ఎన్నికల కమిషన్ ఎన్నికల అ యిన వెంటనే విడుదల చేయాలని సూచించిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల జరిగి నాలుగు రోజు లు గడుస్తున్నా ఇంతవరకు రైతుల అకౌంట్లోకి నగ దు జమ చేయలేదని విమర్శించారు. గతంలో రాయలసీమ జిల్లాలకు చెందిన 58వేల మంది రైతు లు 3.68 లక్షల హెక్టార్లలో సాగు చేసిన పంటలు నష్టపోయారన్నారు. దేశ వ్యాప్తంగా 1.50లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వ డ్డే హనుమారెడ్డి, కె.వీరారెడ్డి, పావులూరి అంజ య్య, పోలవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెరిగిన ఆలయ భూముల కౌలు వేలం

అద్దంకి, మే 17: మండలంలోని పలు దేవాలయాల భూముల కౌలు వేలం పాటలు శుక్రవారం నిర్వహించగా, గతంలో కంటే పెరిగినట్లు ఈవో కోటిరెడ్డి తెలిపారు. మండలంలోని శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి సంబంధించి శింగరకొండపాలెం వద్ద కలవకూరు రెవెన్యూ పరిధిలోని 635 సర్వే నెంబరు లో 24.50 ఎకరాల భూములకు మూడు సంవత్సరాలకు కౌలు వేలం నిర్వహించగా రూ. 5,49,000 రూపాయలు వచ్చింది. గత మూడు సంవత్సరాల క్రితం నిర్వహించిన వేలంలో 4,79,000 రూపాయలు కాగా ఈ ఏడాది 70 వేల రూపాయలు అదనంగా వచ్చింది. అయితే కొత్తరెడ్డిపాలెం వద్ద 722/1, 722/3 లో ఉన్న 28.24 ఎకరాల భూమిని కౌలుకు తీసుకునేందుకు రైతులు ఆసక్తి చూపకపోవటంతో వాయిదా వేసినట్లు ఈవో కోటిరెడ్డి తెలిపారు. గత ఏడాది సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల జరగకపోవటంతో పంటలు సాగు చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కౌలుకు తీసుకునేందుకు రైతులు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది.మండలంలోని వెంకటాపురంలో రామయ్యకుంటకు చెందిన 12.96 ఎకరాల భూమి కౌలుకి బహిరంగ వేలం నిర్వహించగా 2,25,000 రూపాయలు వచ్చింది. మూడు సంవత్సరాల క్రితం నిర్వహించిన వేలంలో 1,54,000 రూపాయలు కాగా, ఈ ఏడాది 71,000 రూపాయలు అదనంగా వచ్చింది. సీతారామస్వామి దేవాలయానికి చెందిన 13 ఎకరాలకు కౌలు వేలం నిర్వహించగా 1,66,000 రూపాయలు వచ్చింది. మూడు సంవత్సరాల క్రితం 1,40,000 రూపాయలు కాగా, ఈ ఏడాది 26,000 రూపాయలు పెరిగింది. కౌలు వేలం పాటల పర్యవేక్షణ అధికారిగా జె.పంగులూరు గ్రూపు దేవస్థానాల కార్యనిర్వహణ అధికారి యు. శ్రీనివాసరావు, శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పర్చూరు - గుంటూరు రోడ్డులోని బ్రిడ్జిపై ఇనుప చువ్వలు లేచి ప్రమాదకంగా మారిన గుంత

ఆదమరిస్తే అంతే...

● ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

పర్చూరు, మే 17: నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే పర్చూరు - గుంటూరు ప్రధాన రహదారిలోని బ్రిడ్జిపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో ద్విచక్ర వాహన దారులు బ్రిడ్జిపై ఇనుప చువ్వలు లేచిఉన్న గుంతలను గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. గడిచిన నెలరోజుల వ్యవధిలో ఇదే ప్రాంతంలో పలు ద్విచక్రవాహన దారులు ప్రమాదాల బారిన పడ్డారు. బ్రిడ్జిపై గుంతలు పడిన ప్రాంతంలో కనీసం మరమ్మతులు కూడా చేయలేదని వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జిపై పడిన గుంతలకు మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

అట్రాసిటీ కేసులపై బాపట్ల డీఎస్పీ విచారణ

యద్దనపూడి, (మార్టూరు) మే 17: పోలీసులు నమోదు చేసిన అట్రాసిటీ కేసుపై శుక్రవారం రాత్రి బాపట్ల డీఎస్పీ సీహెచ్ మురళీ కృష్ణ విచారణ చేపట్టారు. ఆయన రాత్రి యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామానికి వచ్చి సంఘటనకు దారి తీసిన పరిస్థితులు, ఫిర్యాదుదారు మహేష్‌ను, కొంతమంది వ్యక్తులను వి చారించారు. యద్దనపూడి మండలం చింతపల్లిపాడు గ్రామంలో ఈ నెల 11 వ తేదీన తెలుగుదేశం కూటమికి చెందిన పార్టీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలపై ర్యాలీగా వెళుతుండగా యనమదల వైపు నుంచి చింతపల్లిపాడు వైపు ఎంపీ నందిగం సురేష్ కాన్వాయ్‌తో వస్తున్నారు. అక్కడ ర్యాలీపై వస్తున్న కార్యకర్తలకు, ఎంపీ సురేష్ మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో వైసీపీ మద్దతుదారు మహేష్ అనే యువకుడు స్టేషన్‌లో కొంతమంది టీడీపీ మద్దతుదారులపై అట్రాసిటీ కేసు పెట్టారు. దాంతో డీఎస్పీ చింతపల్లిపాడు గ్రామానికి వచ్చి కొంతమందిని విచారించారు. తరువాత మార్టూరు మండలంలో కోనంకి గ్రామంలో రెండు అట్రాసిటీ కేసులకు సంబంధించి డీఎస్పీ మురళీ కృష్ణ విచారణ చేశారు. కోనంకి గ్రామంలో పోలింగ్ రోజున టీడీపీ, వైసీపీ మద్దతుదారులకు చెందిన వ్యక్తుల మధ్య జరిగిన గొడవకు సంబంధించి మార్టూరు స్టేషన్‌లో ఇరు వర్గాలు ఫిర్యాదుతో రెండు అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి బాధితులను వారి ఇంటి వద్ద డీఎస్పీ విచారించారు. ఆయన వెంట మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజ శేఖర్ రెడ్డి, ఏఎస్ఐలు సైదా, బాషా, సిబ్బంది పాల్గొన్నారు.



సహాయ ఎన్నికల అధికారిని కలిసిన ఆమంచి వర్గీయులు

చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

● సహాయ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన ఆమంచి వర్గీయులు

చీరాలటౌన్, మే 17 : చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ వ్యవహార శైలి ప్రజాస్వామ్యానికి భిన్నంగా ఉందని, అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమంచి వర్గీయులు సహాయ ఎన్నికల అధికారి కోటేశ్వరరావును కోరారు. శుక్రవారం వారు అధికారిని కలిసి చీరాల నియోజకవర్గంలో ఎన్నికల రోజు నుంచి జరిగిన పలు అంశాలను వివరించారు. ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరీపై డీఎస్పీ ఉద్దేశ పూర్వకంగానే దాడిచేసినట్లు ఆరోపించారు. అలాగే స్థానిక శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ బయటకు వ్యక్తులను తీసుకువచ్చి కృష్ణమోహన్‌పై దాడికి తెగబడినట్లు ఆరోపించారు. వెంటనే చీరాల్లో జరిగిన ఘటనలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుపత్రం అందజేశారు. అధికారిని కలిసిన వారిలో పలువురు ఆమంచి వర్గీయులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అన్యాయం జరిగిందని పొగాకు కూలీల ఫిర్యాదు

● పరిశీలించాలని డీజీపీకి సీఈవో ముఖేష్‌కుమార్ మీనా సూచన

కొండపి, మే 17 : తమను పచ్చాకు పనులకు తీసుకెళ్లి, చేసిన పనికి కూలి డబ్బులు ఇవ్వకుండా ఎగవేశారని, డబ్బులు అడిగితే తమను దూషించారని, తమకు న్యాయం చేయాలని సీఈవో ముఖేష్‌కుమార్ మీనాను బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన కూలీలు కలిసి కొండపి మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన రైతులపై ఫిర్యాదు చేశారు. కూలీలకు, రైతులకు మధ్య కూలి డబ్బుల విషయంలో వివాదం ఏర్పడింది. చేసిన పనికి తక్కువగా డబ్బులు వస్తాయని రైతులు అంటుండగా, తాము ఒప్పందం ప్రకారం పనిచేశామని తమకు డబ్బులు ఇంకా రావాలని కూలీలు అంటున్నారు. కూలీల ఫిర్యాదుకు స్పందించిన సీఈవో ఆ ఫిర్యాదును రాష్ట్ర డీజీపీ పరిశీలించాలని శుక్రవారం పంపారు. డీజీపీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు కూలీలు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని ఎస్సై కృష్ణబాజీ బాబు తెలిపారు.